తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




హైదరాబాద్ | సంపుటి : 5 | సంచిక : 311 | ఎడిటర్ - డా. బి. అనిల్ కుమార్ | ఆదివారం | 24.05.2026 | పేజీలు : 12 | వెల : 6/-

## నీట్ 2026 ఫీజు రిఫండ్ ప్రారంభం

బ్యాంకు వివరాలు ఇలా నమోదు చేసుకోండి!




- ఈ నెల 27లోగా ఆన్‌లైన్‌లో బ్యాంకు వివరాలు నమోదు చేసుకోవాలన్న ఎన్‌టీఏ
- అధిక ట్రాఫిక్ కారణంగా పోర్టల్‌లో సాంకేతిక సమస్యలు
- నకిలీ రీఫండ్ సందేశాలతో జాగ్రత్తగా ఉండాలని ఎన్‌టీఏ హెచ్చరిక
- జూన్ 21న నీట్ రీ-ఎగ్జామ్.. కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు

2

## మరో రాజకీయ హత్య..

### సూర్యాపేట జిల్లాలో బీఆర్ఎస్ నేత దారుణ హత్య



- సూర్యాపేట జిల్లా యర్కారంలో ఘటన
- మాజీ సర్పంచ్ చింతలపాటి మధు హత్య
- పాత రాజకీయ కక్షలే కారణమని పోలీసుల ప్రాథమిక అంచనా
- గ్రామంలో ఉద్రిక్తత, భారీగా పోలీసుల మోహరింపు

2

# యాదాద్రిలో వేద విద్యా వైభవం!

- రూ. 100 కోట్లతో యాదాద్రి అభివృద్ధి
- టీటీడీ తరహాలో టెంపుల్ సిటీ
- ఆశ్రమ పద్ధతిలో వేద విద్య
- భక్తుల సౌకర్యార్థం సరికొత్త నిర్మాణాలు



విజేత, యాదాద్రి, మే 23 : ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పరిధిలో తెలంగాణలోనే అతిపెద్ద వేద పాఠశాల సముదాయ నిర్మాణానికి భూమిపూజ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. కంచికామకోటి పీఠాధిపతి జగద్గురు శంకర విజయేంద్ర సరస్వతి స్వామి దివ్య సమక్షంలో జరిగిన ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పాల్గొని భూమిపూజ చేశారు.

వేద పాఠశాల తో పాటు టెంపుల్ సిటీ పరిధిలో రూ.99.55 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు ఆలయ అనుబంధ అభివృద్ధి పనులకు ఈ సందర్భంగా శంకుస్థాపనలు చేశారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డితో పాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట టెంపుల్ సిటీని తిరుమల తిరుపతి దేవస్థానం (TTD) తరహాలో ఉన్నతంగా తీర్చిదిద్దే సంకల్పంలో భాగంగా ఈ ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు....

2

## నివ్వెరపోయే నిజం

### దేశంలో 40 శాతం ఫేక్ న్యాయవాదులే!

- నకిలీ సర్టిఫికెట్లతో కోర్టుల్లో ప్రాక్టీస్ చేస్తున్నట్లు గుర్తింపు
- డిగ్రీల వెరిఫికేషన్‌కు లాయర్లు దూరంగా ఉన్నట్లు బీసీఐ వెల్లడి
- ఈ ఉదంతాన్ని సీజేఐ దృష్టికి తీసుకెళ్లిన బీసీఐ
- లాయర్ల డిగ్రీలపై సీబీఐ విచారణకు సీజేఐ యోచన



విజేత, న్యూ ఢిల్లీ, మే 23 : దేశంలో నల్ల కోట్లు వేసుకుని కోర్టుల్లో తిరుగుతున్న న్యాయవాదుల్లో దాదాపు 35 నుంచి 40 శాతం మంది నకిలీవారేనని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) చైర్మన్, సీనియర్ అడ్వకేట్ మనన్ కుమార్ మిశ్రా సంచలన నివేదిక ఇచ్చారు. వీరంతా నకిలీ సర్టిఫికెట్లు కొనుగోలు చేసి లేదా సృష్టించి కోర్టుల్లో ప్రాక్టీస్ చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ వ్యవహారం తమ దృష్టికి వచ్చిందని, దీనిపై చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.

**వెరిఫికేషన్ ఫామ్స్ నింపని లాయర్లు**

ఈ నకిలీ డిగ్రీల వ్యవహారాన్ని అడ్డుకోవడానికి బీసీఐ కసరత్తు ప్రారంభించింది. అడ్వొకేట్ల డిగ్రీ సర్టిఫికెట్లను పరిశీలించే ప్రక్రియను బీసీఐ మొదలుపెట్టగా.. దాదాపు 40 శాతం మంది తమ వెరిఫికేషన్ ఫారాలను పూరించలేదు. ఫారాలు నింపని వీరంతా నకిలీ న్యాయవాదులేనని బీసీఐ అనుమానిస్తోంది. ఈ విషయాన్ని ఇప్పటికే భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) దృష్టికి తీసుకెళ్లినట్లు మనన్ మిశ్రా వెల్లడించారు.

**కాక్రోచ్ జనతా పార్టీ వివాదంపై మరింత క్లారిటీ**

సోషల్ మీడియాలో సంచలనంగా మారిన 'కాక్రోచ్ జనతా పార్టీ' ఉద్యమం వెనుక ఉన్న నేపథ్యాన్ని కూడా బీసీఐ మనన్ కుమార్ వివరించారు. గత వారం ఒక పిటిషన్‌ను విచారిస్తున్న సమయంలో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ లాయర్ల డిగ్రీలపై అనుమానం వ్యక్తం చేశారు. నకిలీ డిగ్రీలతో కోర్టుల్లోకి వస్తున్న యువతను ఉద్దేశించే ఆయన 'కాక్రోచ్' వ్యాఖ్యలు చేశారని, దీనిపై సీబీఐ విచారణ కోరాలని భావిస్తున్నట్లు సీజేఐ చెప్పారని మిశ్రా స్పష్టం చేశారు.

## భవిష్యత్తులో వ్యాపార అవకాశాల్లో సీఏల పాత్ర కీలకం : కేటీఆర్


- ఐసీఏఐ స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కేటీఆర్
- చార్టర్డ్ అకౌంటెంట్లు కేవలం పన్నుల లెక్కలకే పరిమితం కాకూడదని సూచన
- సీఏలు వ్యాపారాలను వృద్ధి చేసే సలహాదారులుగా ఎదగాలని ఆకాంక్ష



విజేత, హైదరాబాద్, మే 23 : భవిష్యత్తులో గ్లోబల్ వ్యాపార అవకాశాలలో చార్టర్డ్ అకౌంటెంట్ల (సీఏ) పాత్ర అత్యంత కీలకంగా మారుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గచ్చిబౌలిలోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) స్నాతకోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, చార్టర్డ్ అకౌంటెంట్లు కేవలం పన్నుల లెక్కలు, ఆడిటింగ్‌లకే పరిమితం కాకూడదని సూచించారు. మారుతున్న ప్రస్తుత కాలానికి అనుగుణంగా కృత్రిమ మేధ (ఏఐ) వంటి ఆధునిక సాంకేతికతను తమ వృత్తిలో భాగంగా చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. సీఏలు కేవలం అకౌంటెంట్లుగా కాకుండా, వ్యాపారాలను అంతర్జాతీయ సాయిలో వృద్ధి చేసే వ్యూహాత్మక సలహాదారులుగా ఎదగాలని వ్యాఖ్యానించారు. ముస్ముందు పన్నుల సరళీకరణ, జీఎస్టీ నిర్వహణ, సరికొత్త వ్యాపారాల విస్తరణలో సీఏల అవసరం ఎంతో ఉంటుందని పేర్కొన్నారు. ఇదే సమయంలో విద్యార్థులు తమ విజయానికి కారణమైన తల్లిదండ్రుల త్యాగాలను, పడ్డ కష్టాన్ని ఎన్నటికీ మరవకూడదని హితవు పలికారు.

## తిరుపతి యాత్రికులకు శుభవార్త..

# చర్లపల్లి నుంచి రెండు కొత్త వీక్లీ రైళ్లు!



| Train No.17443 Tirupati - Charlapalli Weekly Express | Train No. 17444 Charlapalli - Tirupati Weekly Express |
|---|---|
| Days of service: Thursday; Journey commencing on 28.05.2026 | Days of service: Friday; Journey commencing on 29.05.2026 |

Detailed Timings & Stoppages

| Train No. 17443 Tirupati - Charlapalli Weekly Express | Arr / Dep | ↓ Stations ↑ | Arr / Dep | Train No. 17444 Charlapalli - Tirupati Weekly Express |
|---|---|---|---|---|
| 16:30 (Thu) | D | Tirupati | A | 07:30 (Sat) |
| 16.58/17.00 | A/D | Renigunta | A/D | 05.33/05.35 |
| 17.53/17.55 | A/D | Razampeta | A/D | 03.20/03.22 |
| 18.38/18.40 | A/D | Kadapa | A/D | 02.33/02.35 |
| 19.13/19.15 | A/D | Yerraguntla | A/D | 02.08/02.10 |
| 19.33/19.35 | A/D | Proddatur | A/D | 01:48/01.50 |
| 22.05/22.10 | A/D | Nandyal | A/D | 00.05/00.10 |

- చర్లపల్లి - తిరుపతి మధ్య రెండు కొత్త వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైళ్లు
- మే 29 నుంచి చర్లపల్లి - తిరుపతి మధ్య రెగ్యులర్ సర్వీస్ ప్రారంభం
- ఇటీవలే ప్రారంభమైన చర్లపల్లి - తిరుచానూరు వీక్లీ ఎక్స్‌ప్రెస్
- తిరుమల యాత్రికుల సౌకర్యార్థం రైల్వే శాఖ కీలక నిర్ణయం
- తిరుచానూరు సర్వీసును ప్రారంభించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

## హైదరాబాదులో కారుతో ఢీకొట్టి న్యాయవాది హత్య!

- మాసాబ్ ట్యాంక్ సమీపంలో న్యాయవాది ఖాజా మొయినుద్దీన్‌ను ఢీకొట్టిన కారు
- తొలుత హిట్ అండ్ రన్ కేసుగా నమోదు చేసిన పోలీసులు
- వక్ఫ్ బోర్డు భూముల వివాదం నేపథ్యంలో హత్య జరిగినట్లు ప్రాథమిక విచారణలో గుర్తించిన పోలీసులు

2



## తెలుగు రాష్ట్రాల్లో గాలివాన బీభత్సం... ముగ్గురి మృతి

- ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్న పలు జిల్లాల్లో గాలి వాన బీభత్సం
- ఏపీలోని అనకాపల్లి, కాకినాడ, తెలంగాణలోని నాగర్ కర్నూలు జిల్లాల్లో గాలితో కూడిన వర్షం
- సత్యవరంలో కొబ్బరిచెట్టు నేలకూలి ప్రాణాలు కోల్పోయిన ఇద్దరు కూలీలు

విజేత, డెస్క్, మే 23 : గత కొన్ని రోజులుగా తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండిపోతున్నాయి. ఉక్కపోతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయితే శనివారం తెలుగు రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాల్లో భారీ గాలివాన బీభత్సం సృష్టించింది. ఏపీలోని అనకాపల్లి, కాకినాడ, తెలంగాణలోని నాగర్ కర్నూలు జిల్లాల్లో గాలితో కూడిన వర్షం అల్లకల్లోలం సృష్టించింది. గాలివాన బీభత్సం కారణంగా ఏపీలో ఇద్దరు, తెలంగాణలో ఒకరు మృత్యువాత పడ్డారు. పలుచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. అనకాపల్లి జిల్లా నక్కపల్లి, పాయకరావుపేట మండలాల్లో దాదాపు అరగంట పాటు



గాలి, వాన రావడంతో చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. రమణయ్యపేట, ముకుందరాజుపేట, దోసలపాడు, చీడిక, జి.జగన్నాథపురం, గొడిచర్ల, డొంకాడ, చినదొడ్డిగల్లు, కాగిత జాతీయ రహదారి వంటి గ్రామాల్లో ఇళ్లు దెబ్బతిన్నాయి. సత్యవరం గ్రామంలో కొబ్బరిచెట్టు నేలకూలి తమలపాకులు సేకరించే ఇద్దరు కూలీలు ప్రాణాలు కోల్పోయారు. ముకుందరాజుపేటలో ఇంటి రేకులు పడి ఇద్దరు మహిళలకు గాయాలయ్యాయి. గాలుల ప్రభావం తో భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది. మామిడి, అరటి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. కాకినాడ జిల్లా తుని ప్రాంతంలో భారీ ఈదురుగాలులకు తలుపులమ్మ తల్లి లోవ ఆలయ మార్గంలో కారుపై చెట్లు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో ఎవరికీ ఏమీ కాలేదు. మరోవైపు, తెలంగాణలోని నాగర్ కర్నూలు జిల్లా తాడూరు మండలం గోవిందాయిపల్లిలో పిడుగుపాటుకు ఒక గొర్రెల కాపరి మృతి చెందాడు. అచ్చంపేటలో భారీ వర్షం కారణంగా ధాన్యం తడిసిపోయింది.

# హైదరాబాదులో కారుతో ఢీకొట్టి న్యాయవాది హత్య..!

మొదటిపేజీ తరువాయి..
విజేత, హైదరాబాద్, మే 23 : హైదరాబాద్‌లోని మాసాబ్ ట్యాంక్ సమీపంలో న్యాయవాది ఖాజా మొయినుద్దీన్‌ను ఒక కారు ఢీకొట్టింది. ఆయన కారు ఎక్కుతున్న క్రమంలో వెనుక నుంచి వచ్చిన మరో కారు వేగంగా ఢీకొట్టింది. ఆ తర్వాత ఢీకొట్టిన కారు అక్కడి నుంచి వెళ్లిపోయింది. ఇది గమనించిన కుటుంబ సభ్యులు ఖాజా మొయినుద్దీన్‌ను ఆసుపత్రికి తరలించారు. ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కొన్ని గంటలకే మృతి చెందారు. మొదట ఈ ఘటనను పోలీసులు హిట్ అండ్ రన్ కేసుగా నమోదు చేశారు. ఆ తర్వాత పోలీసులు ఈ హిట్ అండ్ రన్ కేసుపై అనుమానాలు వ్యక్తం చేశారు. వక్ఫ్ బోర్డు భూముల వివాదం నేపథ్యంలో ఈ హత్య జరిగినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. నిందితులను పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఖాజా మొయినుద్దీన్ స్నేహితుడు అడ్వకేట్ శ్యామ్ కుమార్ మాట్లాడుతూ, రెక్కీ నిర్వహించి అతనిని కారుతో ఢీకొట్టి హత్య చేశారని ఆరోపించారు. నెంబర్ ప్లేట్ లేని కారుతో ఢీకొట్టారని వెల్లడించారు. మలక్‌పేటలోని వక్ఫ్ ఆస్తులు, భూములకు సంబంధించి ఇద్దరితో వివాదం కొనసాగుతున్నట్లు తెలిపారు. గతంలో కూడా నిందితులు ఆయనకు హాని తలపెట్టే ప్రయత్నం చేశారని అన్నారు. వీరిద్దరిపై ఖాజా మొయినుద్దీన్ గతంలో హబీబ్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నాడు నిందితులను అరెస్టు చేసిన పోలీసులు రిమాండుకు తరలించారు. ఆయన చనిపోవడానికి కొద్దిసేపటి ముందు తనతో మాట్లాడారని తెలిపారు. ఆయన ఎక్కువగా వక్ఫ్ భూముల తగాదా కేసులను వాదిస్తారని తెలిపారు.

## తిరుపతి యాత్రికులకు శుభవార్త..

# చర్లపల్లి నుంచి రెండు కొత్త వీక్లీ రైళ్లు!



విజేత, హైదరాబాద్, మే 23 : హైదరాబాద్ నుంచి తిరుపతికి ప్రయాణించే యాత్రికులకు, ప్రయాణికులకు భారతీయ రైల్వే శాఖ శుభవార్త అందించింది. తెలంగాణ నుంచి తిరుమల వెళ్లే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, చర్లపల్లి రైల్వే టెర్మినల్ నుంచి తిరుపతి ప్రాంతానికి రెండు వేర్వేరు వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైళ్లను రైల్వే మంత్రిత్వ శాఖ ఆమోదించింది. ఈ నిర్ణయంతో ప్రయాణికుల ప్రయాణ కష్టాలు తీరనున్నాయి. చర్లపల్లి – తిరుపతి వీక్లీ ఎక్స్‌ప్రెస్ (17444/17443) ఇప్పటికే ప్రత్యేక రైలుగా నడుస్తున్న సర్వీసును రైల్వే శాఖ క్రమబద్ధీకరించి, చర్లపల్లి – తిరుపతి మధ్య కొత్త వీక్లీ ఎక్స్‌ప్రెస్‌గా ప్రకటించింది. ఈ రైలు (నం. 17444) మే 29, 2026 నుంచి ప్రతి శుక్రవారం సాయంత్రం 4:20 గంటలకు చర్లపల్లిలో బయలుదేరి, మరుసటి రోజు ఉదయం 7:30 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో (నం. 17443), మే 28, 2026 నుంచి ప్రతి గురువారం సాయంత్రం 4:30 గంటలకు తిరుపతిలో ప్రారంభమై, మరుసటి రోజు ఉదయం 8:25 గంటలకు చర్లపల్లికి వస్తుంది. చర్లపల్లి – తిరుచానూరు వీక్లీ ఎక్స్‌ప్రెస్ (17059/17060) దీంతో పాటు, చర్లపల్లి – తిరుచానూరు మధ్య మరో కొత్త వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను కూడా ఇటీవలే ప్రారంభించారు. మే 17న కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ఈ సర్వీసును జెండా ఊపి ప్రారంభించారు. ఈ రైలు (నం. 17059) ప్రతి ఆదివారం రాత్రి 9:30 గంటలకు చర్లపల్లిలో బయలుదేరి, సోమవారం మధ్యాహ్నం 12:30 గంటలకు తిరుచానూరు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో (నం. 17060) ప్రతి సోమవారం సాయంత్రం 4:00 గంటలకు తిరుచానూరులో బయలుదేరి, మంగళవారం ఉదయం 8:00 గంటలకు చర్లపల్లికి చేరుకుంటుంది. ఈ రైలులో రెండు ఏసీ 2-టైర్, ఏడు ఏసీ 3-టైర్, ఏడు స్లీపర్ క్లాస్, నాలుగు జనరల్ కోచ్‌లు ఉంటాయి. ఈ రెండు కొత్త రైలు సర్వీసులు తెలంగాణ నుంచి తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లే భక్తులకు, ఇతర ప్రయాణికులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటాయని అధికారులు భావిస్తున్నారు.

## ఆప్ ను వీడి బీజేపీలో చేరిన

# రాఘవ్ చద్దాకు కీలక పదవి..

### కమిటీలో బీదా మస్తాన్ రావుకు స్థానం



విజేత, న్యూ ఢిల్లీ, మే 23 : ఇటీవల ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) నుంచి బీజేపీలో చేరిన రాజ్యసభ ఎంపీ రాఘవ్ చద్దాకు కీలక పదవి లభించింది. రాజ్యసభ పిటిషన్ల కమిటీకి కొత్త ఛైర్మన్‌గా ఆయన నియమితులయ్యారు. రాజ్యసభ ఛైర్మన్ సి.పి. రాధాకృష్ణన్ ఈ కమిటీని పునర్వ్యవస్థీకరించిన నేపథ్యంలో, చద్దాకు ఈ బాధ్యతలు అప్పగించారు. మే 20న ఈ కమిటీని పునర్వ్యవస్థీకరించగా, రాఘవ్ చద్దాను ఛైర్మన్‌గా నియమిస్తూ అధికారిక నోటిఫికేషన్ వెలువడింది. ఈ కమిటీలో జేబీ మాథర్ హిషాం, హర్ష్ మహాజన్, గులాం అలీ, మయాంక్‌కుమార్ నాయక్, టీడీపీ ఎంపీ బీదా మస్తాన్ రావు, సుభాశిష్ ఖుంటియా, ర్వంగ్రా నార్జారీ, సంతోష్ కుమార్ పి., శంభు శరణ్ పటేల్ సభ్యులుగా ఉన్నారు. కొద్ది నెలల క్రితమే రాఘవ్ చద్దా, మరో ఆరుగురు రాజ్యసభ ఎంపీలతో కలిసి ఆప్‌కు భారీ షాక్ ఇస్తూ బీజేపీలో చేరారు. ఏప్రిల్‌లో జరిగిన ఈ పరిణామంతో పెద్దల సభలో ఆప్ బలం 10 నుంచి 3కి పడిపోయింది. పార్టీ మారిన వెంటనే, పంజాబ్‌లోని ఆప్ ప్రభుత్వం తమపై రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని, ప్రభుత్వ వనరులను దుర్వినియోగం చేస్తోందని చద్దా రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఫిర్యాదు చేశారు. మరోవైపు, పార్టీ ఫిరాయించిన ఎంపీలపై పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "ప్రజా తీర్పును అవమానించిన ఈ ఎంపీలు పంజాబ్, పంజాబీలకు ద్రోహులు. వీరికి క్షమాపణ లేదు" అని ఆయన తీవ్రంగా వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో చద్దాకు పదవి లభించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

# కూలిన ఆర్మీ హెలికాప్టర్..

## ప్రాణాలతో బయటపడి సెల్ఫీ తీసుకున్న అధికారులు!



విజేత, లడఖ్, మే 23 : లడఖ్ లోని లేహ్ ప్రాంతంలో శనివారం భారత ఆర్మీకి చెందిన ఒక చీతా హెలికాప్టర్ ప్రమాదానికి గురైంది. సాంకేతిక లోపం కారణంగా అది కూలిపోయినట్లు తెలుస్తోంది. అయితే ఈ ప్రమాదంలో ఆర్మీ అధికారులు ముగ్గురు త్రుటిలో ప్రాణాలతో బయటపడడం విశేషం. హెలికాప్టర్ పూర్తిగా ధ్వంసమైనప్పటికీ అధికారులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు.

**మృత్యుంజయుల సెల్ఫీ**

ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడ్డ తర్వాత కూలిపోయిన హెలికాప్టర్ శిథిలాల ముందు నిలబడి అధికారులు చిరునవ్వుతో సెల్ఫీ క్లిక్‌మనిపించారు. మృత్యువు ముఖం నుంచి త్రుటిలో తప్పించుకున్నాక కూడా వారిలో ఉన్న స్థైర్యం, ఆత్మవిశ్వాసం ఈ ఫొటోలో స్పష్టంగా కనిపించాయి. ప్రస్తుతం ఈ సెల్ఫీ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

**విచారణకు ఆదేశం**

ఈ ప్రమాదం జరిగిన వెంటనే ఘటనా స్థలానికి రెస్క్యూ బృందాలు చేరుకున్నాయి. అధికారులను సురక్షిత ప్రాంతానికి తరలించాయి. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలను తెలుసుకోవడానికి ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించారు. దేశం కోసం పనిచేసే ఈ సైనికుల నైతిక స్థైర్యాన్ని చూసి నెటిజన్లు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

# యాదాద్రిలో వేద విద్యా వైభవం!

మొదటిపేజీ తరువాయి..
రూ. 43.80 కోట్ల అంచనా వ్యయంతో 15 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న ఈ వేద పాఠశాలలో సంప్రదాయ ఆశ్రమ గురుకుల పద్ధతిలో 300 మంది విద్యార్థులకు వసతితో కూడిన వేద విద్యను అందించనున్నారు. ఈ సముదాయంలో హోమాలు, యాగాలు నిర్వహించడానికి ప్రత్యేక శాలలతో పాటు ఒక గోశాలను కూడా ఏర్పాటు చేయనున్నారు.

వేద పాఠశాలకు భూమిపూజతో పాటు రూ. 43.12 కోట్లతో డార్మిటరీ హాల్స్, దీక్షాపరుల సదనం నిర్మాణం, కొండపై స్వామివారి నిత్య కల్యాణాల నిర్వహణ కోసం రూ. 9.87 కోట్లతో భారీ కల్యాణ మండపం, భక్తుల సౌకర్యార్థం వైకుంఠ ద్వారం నుంచి కొండపైకి వెళ్లే మెట్ల మార్గానికి రూ. 1.41 కోట్లతో రక్షణ పైకప్పు (కానోపీ) నిర్మాణం, రథశాల వైపు వాయవ్య దిశలో ఉన్న మాడవీధులకు అనుసంధానంగా రూ. 1.35 కోట్ల అంచనా వ్యయంతో కొత్త మెట్ల నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.

# నీట్ 2026 ఫీజు రిఫండ్ ప్రారంభం..

## బ్యాంకు వివరాలు ఇలా నమోదు చేసుకోండి!

మొదటిపేజీ తరువాయి..
విజేత, హైదరాబాద్, మే 23 : రద్దయిన నీట్ యూజీ 2026 పరీక్షకు సంబంధించి విద్యార్థులకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) ఒక ముఖ్యమైన ప్రకటన విడుదల చేసింది. పరీక్ష ఫీజు వాపసు కోసం ప్రత్యేకంగా ఒక ఆన్‌లైన్ పోర్టల్‌ను ప్రారంభించింది. ఫీజు చెల్లించిన అర్హులైన అభ్యర్థులు తమ బ్యాంకు ఖాతా వివరాలను అధికారిక వెబ్‌సైట్ `neet.nta.nic.in` ద్వారా సమర్పించి, రిఫండ్ పొందవచ్చని తెలిపింది. ఈ ప్రక్రియ ఈ నెల 22న ప్రారంభం కాగా, 27లోగా పూర్తి చేయాల్సి ఉంటుంది. విద్యార్థులు నమోదు చేసిన బ్యాంకు ఖాతాకు ఫీజు నేరుగా బదిలీ చేయబడుతుంది. ఈ ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్‌లోనే జరుగుతుందని ఎన్‌టీఏ స్పష్టం చేసింది.

**బ్యాంకు వివరాలు సమర్పించే విధానం:**

అభ్యర్థులు ముందుగా అధికారిక వెబ్‌సైట్ `neet.nta.nic.in` ను సందర్శించాలి, హోమ్‌పేజీలో కనిపించే "NEET 2026 Refund Portal" లింక్‌పై క్లిక్ చేయాలి, అప్లికేషన్ నంబర్, పాస్‌వర్డ్ లేదా పుట్టిన తేదీ వివరాలతో లాగిన్ అవ్వాలి, తరువాత బ్యాంకు ఖాతా నంబర్, ఐఎఫ్‌ఎస్‌సీ కోడ్, బ్యాంకు పేరు వంటి వివరాలను జాగ్రత్తగా నమోదు చేయాలి, అవసరమైతే రద్దు చేసిన చెక్కు కాపీని అప్‌లోడ్ చేయాలి. అన్ని వివరాలు సరిచూసుకుని, రిఫండ్ రిక్వెస్ట్ ఫారమ్‌ను సబ్మిట్ చేయాలి. చివరగా భవిష్యత్ అవసరాల కోసం కన్ఫర్మేషన్ పేజీని డౌన్‌లోడ్ చేసుకుని భద్రపరుచుకోవాలి.

**సాంకేతిక సమస్యలు, ఎన్‌టీఏ సూచనలు**

ప్రస్తుతం ఒకేసారి ఎక్కువ మంది విద్యార్థులు పోర్టల్‌ను యాక్సెస్ చేస్తుండటంతో సర్వర్‌పై అధిక భారం పడి సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయి. లాగిన్ ఎర్రర్‌లు, ఓటీపీ ఆలస్యం కావడం, సర్వర్ డౌన్ అవ్వడం వంటి సమస్యలను చాలా మంది విద్యార్థులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు అప్‌డేటెడ్ బ్రౌజర్‌ను ఉపయోగించాలని, రద్దీ తక్కువగా ఉండే సమయాల్లో ప్రయత్నించాలని ఎన్‌టీఏ సూచించింది. అలాగే, నకిలీ రీఫండ్ సందేశాలు లేదా ఫేక్ పోర్టల్స్‌ను నమ్మవద్దని, కేవలం అధికారిక వెబ్‌సైట్ ద్వారానే ప్రక్రియ పూర్తి చేయాలని హెచ్చరించింది. కాగా, నీట్ యూజీ 2026 రీ-ఎగ్జామినేషన్‌ను జూన్ 21న నిర్వహించనున్నట్లు అధికారులు ఇప్పటికే ప్రకటించారు. ఈసారి ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు, నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు హామీ ఇచ్చారు.

# మరో రాజకీయ హత్య..




మొదటిపేజీ తరువాయి..
విజేత, సూర్యాపేట, మే 23 : సూర్యాపేట జిల్లాలో రాజకీయ కక్షలు మరోసారి రక్తపాతం సృష్టించాయి. యర్కారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నేత, మాజీ సర్పంచ్ చింతలపాటి మధును గుర్తుతెలియని వ్యక్తులు అత్యంత కిరాతకంగా హత్య చేశారు. ఈ ఘటనతో గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. మధును గ్రామంలోనే హత్య చేసి, మృతదేహాన్ని మూడు ముక్కలుగా నరికి మూడు గోనె సంచుల్లో కట్టి గ్రామ సమీపంలోని ఎస్ఆర్ఎస్పీ కాలువలో పడేసి దుండగులు పరారయ్యారు. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట జిల్లా జనరల్ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. గ్రామంలో పాత రాజకీయ వైషమ్యాలే ఈ హత్యకు కారణంగా పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. కొన్నేళ్ల క్రితం జరిగిన అప్పటి సర్పంచ్ మిద్దె రవీందర్ హత్య కేసులో చింతలపాటి మధు ప్రధాన నిందితుడుగా ఉన్నారు. ఈ ఘటనతో యర్కారం గ్రామస్తులు భయాందోళనలకు గురవుతున్నారు. ఈ ఘటన నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గ్రామంలో భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించినట్లు తెలుస్తోంది.

విజేత
రంగారెడ్డి
రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి

# మాటల ప్రభుత్వం కాదు... చేతల ప్రభుత్వం మాది

- ఇబ్రహీంపట్నం నియోజకవర్గ రూపురేఖలు మార్చేస్తా
- ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తున్నా
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- తుర్కయంజాల్, తొర్రూర్ డివిజన్లలో పర్యటన, అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన ఎమ్మెల్యే



విజేత, ఇబ్రహీంపట్నం : బీఆర్ఎస్ మాదిరిగా ప్రజలను మాటలతో మభ్యపెట్టేది లేదని, చేతలతో చేసి చూపించేది కాంగ్రెస్ ప్రభుత్వమని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి, మంత్రులతో మాట్లాడుతూ... ఇబ్రహీంపట్నం నియోజకవర్గ రూపురేఖలు మార్చటమే లక్ష్యంగా కృషిచేస్తున్నట్లు ఆయన చెప్పారు. శనివారం నియోజకవర్గ పరిధిలోని తొర్రూర్ డివిజన్ పరిధిలోగల మునగనూర్, ఇంజాపూర్, బ్రాహ్మణపల్లి, తుర్కయంజాల్ డివిజన్ పరిధిలోని రాగన్నగూడ, కమ్మగూడ, యంజాల్ లోని పలుకాలనీల్లో ఆయన పర్యటించారు. రూపాయలు 8.9 కోట్లతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. కాలనీల్లో ఎదురవుతున్న సమస్యల దృష్ట్యా ప్రత్యేక చొరవతో హెచ్ఎండీఏ ద్వారా ఈ నిధులను మంజూరు చేయించి, రోడ్ల నిర్మాణం పూర్తిచేయించినట్లు చెప్పారు. ఊరూవాడా మౌలిక సదుపాయాల కొరత లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఓ వైపు అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిచేస్తూనే, మరోవైపు పేదల కోసం సంక్షేమ పథకాలను పెద్దఎత్తున అమలు చేస్తున్నామన్నారు. ఎన్నికల వేళ ఇచ్చిన హామీలనే కాకుండా ఏళ్ల తరబడిగా నియోజకవర్గంలో పేరుకుపోయిన సమస్యలన్నింటికి ఓ పరిష్కారం చూపుతున్నట్లు మల్ రెడ్డి చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధి, పేదల సంక్షేమం కోసం ప్రజాప్రతినిధులు తనతో కలిసి రావాలని, రాజకీయాలకతీతంగా నిధులు అందజేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం దీర్ఘకాలిక లక్ష్యంతో చేస్తున్న కార్యక్రమాలకు బీఆర్ఎస్ అడ్డుతగులుతోందని, ఇదిలా కొనసాగితే ఆ పార్టీ నేతలకు ప్రజలు గతానికి మించిన రీతిలో బుద్ధిచెబుతారని హెచ్చరించారు.

## కూకట్ పల్లి బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలతో సమీక్ష సమావేశం

విజేత, ముషీరాబాద్ : కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో శనివారం కూకట్పల్లి డివిజన్ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రధానంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికి రెండున్నర సంవత్సరాలు అయిందని.. కానీ నియోజకవర్గంలో ఒక్క అభివృద్ధి పనులు కూడా ముందుకు వెళ్లడం లేదని.. గతంలో నిధులు మంజూరై జరుగుతున్న పనులు కూడా ముందుకు వెళ్లనివ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం తాత్సారం చేస్తోందని అన్నారు.గతంలో వేసవి వచ్చిందంటే ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ముందస్తు చర్యలు తీసుకుని ఎక్కడా నీటి ఇబ్బందులు లేకుండా చేసేవారని ఎక్కడా సమీక్షలు కూడా చేయడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు.ప్రజలు మౌలిక సదుపాయాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చిన్న, మధ్య తరహా పరిశ్రమల వారు కూడా వ్యాపారాలు లేక అల్లాడిపోతున్నారని ఇక రియల్ ఎస్టేట్ రంగం అయితే పాతాళానికి పడిపోయిందని అన్నిటితో ముడిపడి ప్రజల జీవన విధానం ఉంటుందని, దీనివల్ల ప్రజల ఆర్థిక స్థితిగతులు దిగజారిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.అబద్దపు హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని.. ఆనాడు కెసిఆర్ ప్రారంభించిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకానికి తులం బంగారం ఇస్తామన్నారని కానీ నేటికీ అది నెరవేరలేదని తెలిపారు. రైతులకు రైతుబంధు కూడా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.కూకట్పల్లి డివిజన్లో గతంలో వందల కోట్ల రూపాయలు అభివృద్ధి కార్యక్రమాలు చేసుకున్నామని,ఖాజా కుంట ఎస్టిపి ప్లాంట్ నిర్మాణం అనేక పార్కులు, రోడ్లు, మంచినీరు, నూతన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేసుకున్నామని గుర్తు చేశారు.కార్యకర్తలు నాయకులు అందరూ కూడా కెసిఆర్ చేసిన అభివృద్ధి కార్యక్రమాన్ని ఇంటింటికి తీసుకువెళ్లి వివరించాలని,కాంగ్రెస్ పార్టీ వచ్చిన తర్వాత అభివృద్ధి ఏవిధంగా కుంటి పడిందో తెలపాలని పిలుపు నిచ్చారు.ఇప్పటికే ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పై విసుగెత్తి కేసిఆర్ రావాలని కోరుకుంటున్నారని ఈ





సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీష్ అరోరా, మాజీ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ,డివిజన్ అధ్యక్షుడు సంతోష్, సెక్రటరీ ప్రభాకర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొట్టు విష్ణు,నాయకులు నామినేని తులసి రావు, అభిలాష్ రావు, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఉక్కుల అశోక్ పై చర్యలు తీసుకోవాలి


- ఇబ్రహీంపట్నం సీఐ మహేందర్ రెడ్డికి జర్నలిస్టుల ఫిర్యాదు.
- ఏ ఒక్కరోజు ప్రెస్ మీట్ పెట్టని ఉక్కుల అశోక్ వార్తలు ఎలా రాస్తాం అని ఖండించిన జర్నలిస్టులు.



విజేత, ఇబ్రహీంపట్నం : జర్నలిస్టుల మనో భావాలను దెబ్బతీసేలా, వారి వృత్తిని కించపరిచేలా అనుచిత వ్యాఖ్యలు చేసిన ఉక్కుల అశోక్ అనే వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పాత్రికేయులు శనివారం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ సీఐ మద్ది మహేందర్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ.. సమాజంలో నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే జర్నలిస్టులపై ఆర్.ఎం.పి డాక్టర్ ఉక్కుల అశోక్ అనే వ్యక్తి వాట్సాప్ గ్రూపులో పోస్టులు పెడుతూ.. తన వార్తలు ఎవరు రాయడం లేదని, జర్నలిస్ట్ లను ఉద్దేశపూర్వకంగా, తప్పుడు ఉద్దేశాలతో, నానా బూతులు తిడుతూ, అనుచిత వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. ఏ ఒక్కనాడు కనీసం ప్రెస్ మీట్ పెట్టని ఆర్ఎంపీ డాక్టర్ ఉక్కుల అశోక్ వార్తలు ఎలా రాస్తారు అని జర్నలిస్టులు ఖండించారు. బాధ్యతాయుతమైన వృత్తిలో ఉన్న జర్నలిస్టుల ప్రతిష్టకు భంగం కలిగించేలా ప్రవర్తించిన సదరు వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి వ్యాఖ్యల వల్ల క్షేత్ర స్థాయిలో పని చేసే విలేకరుల భద్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం పోలీస్ అధికారులకు లిఖితపూర్వక ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన పోలీసులు, కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతామని, చట్టప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని జర్నలిస్టులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు చండిశ్వర్, చెరుకూరి మల్లేష్, మొలుగు శ్రీనివాస్, హనుమంతు సుదర్శన్, నల్లోల కిషన్, చక్రి గౌడ్, పి.నరేందర్, బస్వాపురం దశరథ, పి.బుగ్గ రాములు, చెనమోని గోపాల్, అలంపల్లి సురేష్ పాల్గొన్నారు.

# పాముకాటుతో మహిళ మృతి

విజేత, మహబూబాబాద్ : మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం కర్నెగండి గ్రామానికి చెందిన మద్దెల పల్లవి 35అనే మహిళ పాముకాటుకు గురైచికిత్స పొందుతూ కన్నుమూశారు.ఘటన వివరాల్లోకి వెళ్తే కర్నెగండి గ్రామానికి చెందిన మద్దెల పల్లవి గురువారం రోజున కూలీ పనుల్లో భాగంగా అడవికి తునికాకు సేకరణ కోసం వెళ్లారు.ఆ సమయంలో ఆకులను సేకరిస్తుండగా పొదల్లో ఉన్న ప్రమాదకరమైన పాము ఆమెను కాటు వేసింది.గమనించిన తోటి కూలీలు వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించి,ఆమెను అత్యవసర చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.అక్కడ వైద్యులు అత్యవసర చికిత్స అందించినప్పటికీ పాము విషం శరీరం అంతా పాకడంతో పరిస్థితి విషమించి పల్లవి శనివారం ఆసుపత్రిలోనే కన్నుమూశారు. మృతురాలికి భర్త సారయ్య,ఇద్దరు కుమారులు ఉన్నారు. అప్పటివరకు కళ్లముందే తిరిగిన తల్లి శవమై తిరిగిరావడంతో ఇద్దరు కుమారులు,భర్త సారయ్య కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.తల్లి మరణంతో ఆ పిల్లలు అనాథలుగా మిగిలిపోయారు. పల్లవి



మరణంతో కర్నెగండి గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి.మృతురాలి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## అనుమానస్పాద స్థితిలో వ్యక్తి మృతదేహం లభ్యం

- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఇబ్రహీంపట్నం పోలీసులు



విజేత, ఇబ్రహీంపట్నం : అనుమానస్పాద స్థితిలో వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన శనివారం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళ్ పల్లి సాగర్ హైవే నుండి కోహెడ రోడ్డులోని దర్గా వద్ద ఒక వ్యక్తి శవం ఉందని, డయాల్ 100కు కాల్ రావడంతో ఇబ్రహీంపట్నం పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాని పోస్టుమార్టం నిమిత్తం ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు హైదరాబాద్ జీడిమెట్ల కు చెందిన మహమ్మద్ అలీ (40), గా పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసుకొని మరణానికి గల కారణాలు తెలుసుకోవడానికి కేసు దర్యాప్తు ప్రారంభించినట్లు ఇబ్రహీంపట్నం పోలీసులు పేర్కొన్నారు.

## నాంపల్లి భార్గహ ఇ యూసుఫ్ పైన్ దర్గాను దర్శించుకున్న హాజీ బాబా




విజేత, మహేశ్వరం : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం గ్రామానికి చెందిన మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా, హైదరాబాద్ నగరంలో ప్రసిద్ధిగాంచిన అతి పవిత్రమైన దర్గా హజరత్ సయ్యదిన యూసఫ్ బాబా రహమతుల్లా అలై మరియు షరీఫ్ బాబా,రహమతుల్లా అలై దర్గా 326 వ ఉరిష షరీఫ్ గ్రంధోత్సవం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి తెలంగాణ రాష్ట్ర ప్రజలు అందరూ సంతోషంగా ఉండాలని ప్రజలు రైతులు ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో పిల్లాపాపలతో సిరిసంపదలతో సుఖంగా ఉండాలని సకాలంలో వర్షాలు కురిసే పంటలు బాగా పండాలని తెలంగాణ రాష్ట్ర మరింత అభివృద్ధి చెందాలని దర్గాలో కోరుకున్నామన్నారు.

## కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో మక్కలను భారీ ఎత్తున కొనుగోలు చేసిన మార్క్ ఫెడ్



విజేత, కమలాపూర్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ధాన్యం ప్రొక్యూర్ మెంట్ కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ పరిధిలో హుజరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు సహకారంతో చాలా దిగ్విజయంగా జరుగుతుంది. ఏప్రిల్ 22 తేదీన వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రారంభమైన మార్క్ ఫెడ్ ద్వారా ఈ నెల రోజులలో 620 మంది రైతుల వద్ద నుండి,48,915 బస్తాలు కలిగిన, 25,500. క్వింటాళ్ల మక్కలను కొనుగోలు చేసి గోదాములకు తరలించనైనది. ఈ సంవత్సరం అధిక మొత్తంలో దిగుబడి అయిన మక్కల కొనుగోలు విషయంలో రైతులకు ఎక్కడ ఇబ్బంది జరగకుండా ప్రతి గింజ కొనుగోలును సమర్థవంతంగా నిర్వహించనైనది. ఇప్పటివరకు దాదాపు గా 80 నుండి 90% వరకు కొనుగోలు పూర్తికాబడినవి. ఇక ముందు కొనుగోలు చేయబోవు మొక్కలతో ఈ సీజన్ లో కొనుగోలు పూర్తయ్యే వరకు దాదాపు 30 వేల క్వింటాళ్ల వరకు కొనుగోలు జరిగే అవకాశం ఉంది. రైతు సంక్షేమం కోసం పాటుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఎక్కడ ఎలాంటి ఇబ్బంది కలగకుండా గోదాముల విషయంలో, ట్రాన్స్ పోర్టు విషయంలో, నిత్యం పర్యవేక్షిస్తూ జిల్లా అడిషనల్ కలెక్టర్ తో మార్క్ ఫెడ్ అధికారులతో, ఫ్యాక్స్ అధికారులతో మాట్లాడుతూ, కొనుగోలులో ఏర్పడిన సాంకేతిక సమస్యలను పరిష్కరిస్తూ ధాన్యం కొనుగోలును సమర్థవంతంగా నిర్వహించి నాము. కమలాపూర్ వ్యవసా య మార్కెట్ లో కొనుగోలు ప్రక్రియ దిగ్విజయానికి సహకరించిన అధికారులకు రైతులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను., రైతు సంక్షేమానికి పాటుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రైతాంగం మద్దతుగా నిలబడాలని కోరుతున్నాను...

విజేత
వరంగల్
వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్,
ములుగు, భూపాలపల్లి, జనగాం

## జాబ్ మేళా - నియామక పత్రాలు జారీ చేసిన కలెక్టర్



విజేత, జయశంకర్ భూపాలపల్లి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజున ప్రజా ప్రణాళిక లో భాగంగా క్రీడా శాఖ ద్వారా కార్యక్రమంలో భాగంగా తేదీ 21వ తేదీ నాడు నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సుమారు 45 మందికి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. అదేవిధంగా ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయిలో నిర్వహించిన జాబ్ మేళాలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన నిరుద్యోగులకు పలు కంపెనీల నుండి ఉద్యోగ నియామక పత్రాలను అందజేయడం జరిగింది. జిల్లా నుండి 43 మందికి నియామక పత్రాలు ఇవ్వడం జరిగింది. జిల్లా టూరిజం శాఖ ద్వారా నిర్వహించిన క్లీన్ డే ప్రోగ్రాం లో భాగంగా కోటగుళ్లలో పరిసరాలను శుభ్రం చేసిన క్రీడాకారులు మరియు ఆర్కియాలజీ డైరెక్టర్ బుజ్జి , సెక్యూరిటీ రాజు సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## హిందువులు ఐకమత్యంగా ముందుకు వెళ్లాలి

**- ఆర్ఎస్ఎస్ వరంగల్ విభాగ్ సంఘం బాలక్ పెద్దిరెడ్డి మల్లారెడ్డి**



విజేత, గణపురం : గణపురం మండలం హిందువులంతా ఐక్యమత్తంగా ముందుకు వెళ్లాల్సిన పరిస్థితులు ఆసన్నమయ్యాయని ఆర్ఎస్ఎస్ వరంగల్ విభాగ్ సంఘం బాలక్ రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులుపెద్దిరెడ్డి మల్లారెడ్డి అన్నారు. శనివారం గణపురం మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతా రామచంద్రస్వామి దేవాలయంలోపట్టాభిరా మాలయశ్రీరామ భజన మండలి సభ్యులు బటీకే స్వామి అధ్యక్షతన హిందు సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మల్లారెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా హిందువులు ఒక తాటిపైకి వచ్చి సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలనిపిలుపునిచ్చారు. ఈ సమ్మేళనంలో బుర్ర సదయ్య భూపాలపల్లి ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్,మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణగౌడ్, ఉప సర్పంచ్ ఓరుగంటి కృష్ణ గౌడ్, పట్టాభిరామ స్వామి ఆలయ కమిటీ సభ్యులు బండారి శంకర్ ,మాదాసు మొగిలి గౌడ్, రామస్వామి, ఉయ్యాల బిక్షపతి, గౌడ్ రావుల సురేష్ గౌడ్ మోటపోతుల రాజన్న గౌడ్ ,మాదాసు అర్జున్ గౌడ్, తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్, బూర రాజగోపాల్ గౌడ్, మూల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీల పథకాల కోసం ఇంటింటికీ దరఖాస్తులు అందజేస్తున్న సిపిఐ నాయకులు



విజేత, నల్లబెల్లి : అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు కోసం సంక్షేమ పథకాల దరఖాస్తులను మండల కేంద్రమైన నల్లబెల్లిలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు చింతకింది కుమారస్వామి నేతృత్వంలో సిపిఐ నాయకత్వ బృందం ఇంటింటికి తిరుగుతూ ఉచితంగా అందజేశారు. ఈ నెల 26వ తేదీన దరఖాస్తు ఫారాలను నింపుకొని ఎంపీడీవో కార్యాలయం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రికి పంపించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ దరఖాస్తు ఫారంతో హాజరుకావాలని కోరుతూ గౌడ కాలనీలో పలువురు మహిళలకు దరఖాస్తులు పంపిణీ చేశారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన హామీలలో ముఖ్యంగా మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు నెలకు రూ.2500 ఇవ్వాలని, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ.12 వేల ఆర్థిక సహాయం అందించాలని, నిరుద్యోగ యువతకు నెలకు రూ.4000 నిరుద్యోగ భృతి ఇవ్వాలని కోరుతూ దరఖాస్తుల్లో ప్రస్తావించారు.అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం స్థలాలు లేని వారికి స్థలాలతో పాటు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, రేషన్ కార్డులు లేని వారికి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని, రాజీవ్ యువ వికాసం పథకం కింద ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ దరఖాస్తుల్లో ఆప్షన్లు కల్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బట్టు సాంబయ్య, మండల నాయకులు పరికి కోరనేలు, మామిళ్ల పెద్ద ఐలయ్య, వైనాల జంపయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ యజమానిపై చర్యలు తీసుకోవాలి

**- సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్**



విజేత, చిట్యాల : జయశంకర్ భూపాలాపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ లో విని యోగదారులకు పౌరులకు కనీస సౌకర్యాలు కల్పించడం లేదని తాగునీరు టాయిలెట్ వాహనాలకు గాలి సౌకర్యం ఫస్ట్ ఎయిడ్ కిట్ యజమాని ఫోన్ నెంబర్ తదితర సౌకర్యాలు వివరాలు కల్పించడంలో బంక్ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని యజమానిపై అధికారులు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పెట్రోల్ బంకును సందర్శించి మాట్లాడుతూ మండల కేంద్రంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకులో వినియోగదారులకు ఎటువంటి సౌకర్యాలు కల్పించడం లేదని పెట్రోల్ పోసుకోవడానికి వచ్చిన వాహనదారుల టైర్లలో గాలి నింపే యంత్రం ఉన్నా కూడా అది పనిచేయడం లేదని బంకులో పెట్రోల్ పోయించుకున్న వాహనదారులకు రశీద్ ఇవ్వాలని డిమాండ్ చేశారు అసలే వేసవికాలం కాబట్టి ఎండ వేడిమికి వాహన టైర్లల్లో గాలి తగ్గే అవకాశం ఉన్నందున గాలిపెట్టే యంత్రం పనిచేయకపోవడంతో వాహనదారుల పరిస్థితి ఏమిటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శుభ్రమైన తాగునీరు టాయిలెట్ సౌకర్యం కల్పించడంలో యాజమాన్యం పూర్తిగా విఫలమైందని ముఖ్యంగా మహిళలు చిన్నపిల్లలకు టాయిలెట్ వాడే సౌకర్యం బంకులో లేదని పై సౌకర్యాలు అన్నిమానవత దృక్పథంతో కాక చట్టబద్ధమైన నిబంధనలు అని విని యోగదారులు తమ ఫోన్ పనిచేయని సమక్షంలో బంకు నుండి ఎమర్జెన్సీ కాల్ చేసుకునే హక్కు కూడా ఉంటుందని అన్నారు. పై సౌకర్యాలు పౌరులకు వినియోగదారులకు కల్పించడంలో పూర్తిగా విఫలం అయినందున బంకు యజమానిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## పుష్కరాలకు క్రమంగా పెరుగుతున్న భక్తులు

**- భక్తుల సౌకర్యమే లక్ష్యంగా యంత్రాంగం ఏర్పాట్లు - జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ..**



విజేత, జయశంకర్ భూ పాలపల్లి : సరస్వతీ అంత్య పుష్కరాల సందర్భంగా మూడవ రోజు కాళేశ్వరం త్రివేణి సంగమంలో భక్తుల రద్దీ క్రమంగా పెరుగుతోంది. మండుతున్న ఎండను సైతం లెక్కచేయకుండా భక్తులు భారీ సంఖ్యలో తరలి వచ్చి పుణ్యస్నానాలు ఆచరిస్తూ స్వామివారిని దర్శించుకుంటున్నారు. ఆర్టీసీ బస్సుల్లో వచ్చే భక్తుల సౌకర్యార్థం బస్టాండ్ నుండి పుష్కర ఘాట్ వరకు ఉచిత షటిల్ సర్వీసులు ఏర్పాటు చేయడంతో భక్తులు సులభంగా ఘాట్లకు చేరుకుంటున్నారు. త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించిన అనంతరం భక్తులు కాళేశ్వరం ప్రధాన ఆలయాన్ని సందర్శించి శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామివారికి అభిషేకాలు నిర్వహిస్తున్నారు. అలాగే శుభానంద దేవి, సరస్వతి మాతలను దర్శించుకుంటున్నారు. ప్రతిరోజూ నిర్వహిస్తున్న స్వామివారి కల్యాణం, ప్రత్యేక హోమాలలో భక్తులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. సరస్వతి ఘాట్ వద్ద సాయంత్రం నిర్వహించే సరస్వతి నవరత్న మాలా హారతి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. హారతి అనంతరం సాంస్కృతిక కళా ప్రదర్శనలు, పండితుల ప్రవచనాలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి.వివిధ ప్రాంతాల నుండి స్వామీజీలు విచ్చేసి ప్రవచనాలు అందించడంతో భక్తుల రాక మరింతగా పెరుగుతోంది. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని మంచినీటి సరఫరా, చలువ పందిళ్లు, మిస్ట్ ఫాగ్ స్ప్రింక్లర్ల ద్వారా నీటి జల్లులు పడేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయడం ద్వారా భక్తులు సేదతీరుతున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల సమన్వయంతో యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసి పుష్కరాలను విజయవంతంగా నిర్వహిస్తోంది.

## ఏరువాక రైతు సాగుబడి కార్యక్రమంలో రైతులకు అవగాహన



విజేత, నల్లబెల్లి : మండలం దస్తగిరిపల్లి గ్రామంలో ఏరువాక రైతు సాగుబడి కార్యక్రమం గ్రామ సర్పంచ్ పులి రమేష్ అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రజిత బన్న రైతులకు పంటల సాగుపై పలు సూచనలు చేశారు.మొక్కజొన్న, వరి చొప్పలను కాల్చకుండా రోటోవేటర్‌తో సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ లేదా వేస్ట్ డికంపోజర్ వేసుకుని దున్నుకోవాలని సూచించారు. ఇలా చేయడం వల్ల భూమిలో సేంద్రియ కర్బనం శాతం తగ్గకుండా ఉండి నేల సారవంతం పెరుగుతుందని తెలిపారు. అలాగే జీలుగ, పెసర్లు వంటి పచ్చిరొట్టె ఎరువుల పంటలను సాగు చేసి వరి పొలాలను దున్నుకోవడం ద్వారా రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించవచ్చని చెప్పారు.పంట మార్పిడి విధానాన్ని పాటిస్తూ పప్పుజాతి పంటల సాగును పెంచాలని సూచించారు. పత్తి, మిరప, మక్క చేల్లో పప్పుజాతి మొక్కలను అంతర పంటలుగా వేయడం వల్ల ఖర్చులు తగ్గడమే కాకుండా నేల సారం పెరిగి మిత్ర పురుగులు అధికంగా వస్తాయని వివరించారు. రైతులు రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి ఆహార పంటల సాగు వైపు ముందుకు రావాలని కోరారు.ఈ సందర్భంగా సర్పంచ్ పులి రమేష్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ మరియు అగ్రికల్చర్ యూనివర్సిటీ వారు అందించే కందుల విత్తనాలను రైతులు తప్పకుండా సాగు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఈవో శివకుమార్‌తో పాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## జనగణన సర్వేలో భాగంగా జరుగుతున్నఇండ్ల గణనను పకడ్బందీగా నిర్వహించాలి - కలెక్టర్ రాహుల్ శర్మ..



విజేత, జయశంకర్ భూపాలపల్లి : జయశంకర్ భూపాలపల్లి శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఐడిఓసీ కార్యాలయం నుండి ఆర్డీఓలు, తహసిల్దార్లు, ఎంపీడీవోలతో జనగణన, బల్క్ ల్యాండ్ ఇష్యూస్, సాదా బైనామా, భూభారతి, ధాన్యం కొనుగోలు తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఒకే చోట ఉండి సర్వే చేయడం కాకుండా కచ్చిత సమాచారం సేకరణకు ప్రతి ఇల్లు క్షుణ్ణంగా సర్వే చేయాలని ఆదేశించారు. 33 కాలాలతో కూడిన సర్వేలో కొన్ని చోట్ల తప్పులు దొర్లితే ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్లు లాగిన్ ఓపెన్ చేసి డాటా ను ఫోటోలు తీసుకుని తిరిగి తప్పులు లేకుండా ఎంట్రీ చేయాలని తెలిపారు. జిల్లాలో బల్క్ ల్యాండ్ సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లాల పర్యటన సందర్భంగా పరిష్కరించిన భూములకు అర్హులైన లబ్ధిదారులకు పట్టాలు అందచేస్తారని తెలిపారు. సాదా బైనమా, భూభారతి దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేసి ఆన్లైన్ లో నమోదులు చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్లపై పై తహసిల్దార్లు దృష్టి సారించాలని కొనుగోలు కేంద్రాలను పరిశీలించి ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద లారీల కొరత లేకుండా తహసిల్దార్లు పర్యావరణ చేయాలని ఆదేశించారుఎంఈ వీడియో కాన్ఫరెన్స్ లోఅదనపు కలెక్టర్ అశోక్ కుమార్, భూపాలపల్లి, కాటారం ఆర్డిఓ లు, అన్ని మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# పీఎస్ఓలు బాంబ్ డిస్పోజల్ డాగ్ స్క్వాడ్ సిబ్బంది విధుల్లో అత్యున్నత ప్రమాణాలు పాటించాలి ఏసీపీ (ఏ.ఆర్.) ప్రతాప్

- కరీంనగర్ కమీషనరేట్‌లో ఏఆర్ సిబ్బందితో ప్రత్యేక సమీక్షా సమావేశం
- చిన్న పొరపాటుకు కూడా తావుండొద్దు సిబ్బందికి ఏసీపీ ఆదేశం







విజేత, కరీంనగర్ : ప్రజాప్రతినిధులు వీఐపీల భద్రతతో పాటు శాంతిభద్రతల పరిరక్షణలో పీఎస్ఓలు బాంబ్ డిస్పోజల్ (బిడి) డాగ్ స్క్వాడ్ సిబ్బంది అత్యంత అప్రమత్తత క్రమశిక్షణ అంకిత భావంతో పనిచేయాలని కరీంనగర్ ఏఆర్ ఏసీపీ ప్రతాప్ ఆదేశించారు శనివారం కరీంనగర్ కమీషనరేట్ కేంద్రంలోని తన కార్యాలయంలో ఏఆర్ సిబ్బందితో ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా ఏసీపీ ప్రతాప్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రామాణిక విధానాలు ఖచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు విభాగాల వారీగా ఆయన సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారుపీఎస్ఓలు వీఐపీల భద్రతనే ప్రథమ కర్తవ్యంగా భావించాలి ఆయుధాల నిర్వహణ రూట్ చెకింగ్ అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించే సామర్థ్యాన్ని పెంపొందించు కోవాలి వీఐపీల ప్రయాణ ప్రణాళికల గోప్యతను ఖచ్చితంగా పాటించాలి బాంబ్ డిస్పోజల్ సాంకేతిక పరిజ్ఞానం మానసిక దృఢత్వం సమయస్ఫూర్తితో పనిచేయాలి ఈ విభాగంలో జరిగే చిన్న పొరపాటైనా తీవ్ర పరిణామాలకు దారితీసే అవకాశం ఉన్నందున అత్యంత జాగ్రత్త వహించాలిడాగ్ స్క్వాడ్ హ్యాండ్లర్లు తమ శునకాల పట్ల ప్రేమ ఓపికతో వ్యవహరిస్తూ వాటి ఆరోగ్యం ఫిట్‌నెస్‌పై దృష్టి పెట్టాలి హ్యాండ్లర్ మెదడు కుక్క ముక్కు" సమన్వయంతోనే ఆపరేషన్లు విజయవంతమవుతాయివృత్తి నైపుణ్యం క్రమశిక్షణే విజయానికి మూలమని ప్రజల భద్రత కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని ఏసీపీ పిలుపునిచ్చారుఈ సమావేశంలో రిజర్వు ఇన్స్పెక్టర్ (అడ్మిన్) రజినీకాంత్ ఆర్ఎస్సైలు నీలవేణి రాజు కార్తీక్ మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదంలో తాడిచెట్లు దగ్ధం



విజేత కరీంనగర్ ప్రతినిధి : కరీంనగర్ జిల్లా వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం గుర్తు తెలియని వ్యక్తి వ్యవసాయ పొలంలో కొయ్య కాల అంటి పెట్టి వెళ్లారు ఆ మంటలు వ్యాపిస్తూ వృత్తినే దైవంగా జీవనం సాగించే గీత కార్మికుడు చేపూరి శ్రీకాంత్ గౌడ్ యొక్క కళ్ళు పారే ఆరు తాడిచెట్లు కాలి బూడిదయ్యాయి దీంతో జీవనోపాధి కోల్పోయానని చెట్టును పట్టుకొని ఏడుస్తున్న శ్రీకాంత్ గౌడ్ ను ఆదుకోవాలని కోతిరెడ్డిపల్లి గౌడ కులస్తులు గ్రామ ప్రజలు కోరారు

## ఫోక్సు కేసులో కేంద్ర మంత్రి కుమారుడు
# రాజీనామాకు డిమాండ్






విజేత కరీంనగర్ ప్రతినిధి : తెలంగాణలో ప్రజా ప్రతినిధుల కుటుంబ సభ్యుల ప్రవర్తన ముఖ్యంగా ఫోక్సు చట్టం కింద ఆరోపణలు ఎదుర్కొంటున్న బండి భగీరథ ఉదాంతం పై రాజకీయ టుమారం పెరుగుతుంది టిఆర్ఎస్ నాయకుడు ప్రవీణ్ కుమార్ బాధితులకు న్యాయం చేయాలని నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు ప్రవీణ్ కుమార్ పిల్లలపై ఆన్లైన్లో దాడులు జరుగుతున్నాయని ఇది రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని విమర్శలు వస్తున్నాయి కేంద్రం మంత్రి కుమారుడు నిందితుడిగా ఉన్న నేపథ్యంలో దర్యాప్తు విస్పక్షపాత్రంగా సాగాలంటే మంత్రి రాజీనామా చేయాలని బర్త్ రఫ్ చేయాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి కేంద్రమంత్రి సంజయ్ తన నైతికతను నిలబెట్టుకోవాలని సోషల్ మీడియా దాడులను అరికట్టాలని కోరారు.

# ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించిన శాస్త్రవేత్తలు



విజేత, కరీంనగర్ : కరీంనగర్ జిల్లా లో సైదాపూర్ మండలం లో సోమవారం గ్రామంలో ప్రకృతి వ్యవసాయం పై రైతులకు అవగాహన కల్పించేందుకు ఒక సమావేశం జరిగింది ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు విజయ్ మురళీధర్ ఆధ్వర్యంలో రైతులకు ప్రకృతి వ్యవసాయం వల్ల కలిగే లాభనష్టాలు రసాయనిక వ్యవసాయం వల్ల కలిగే నష్టాలు నవధాన్యాలు సాయిల్ శాంపిల్స్ గురించి వివరించారు ఈ కార్యక్రమంలో సోమవారం సర్పంచ్ గర్రెపల్లి సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి మరియు 50 మంది రైతులు పాల్గొన్నారు

# చాణక్య పొదుపు సంఘం ఆర్థిక మహాసభ నిర్వహణ



విజేత, కరీంనగర్ ప్రతినిధి : కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోరండ్ల గ్రామంలో శుక్రవారం చాణుక్య పురుషుల పొదుపు సంఘం యొక్క మూడవ ఆర్థిక మహాసభ శుక్రవారం ఘనంగా జరిగింది కుటుంబ ఆర్థిక సమస్యలను తీర్చడమే సంఘం ముఖ్య ఉద్దేశమని కులాలు రాజకీయాలకు అతీతంగా పనిచేస్తుందని పేర్కొన్నారు ఈ సందర్భంగా జరిగిన ఎన్నికల్లో పిల్లల సదానందం అధ్యక్షులుగా కందుకూరి విశ్వరూప చారి ఉపాధ్యక్షులుగా తోడేగా పరశురాముడు కొండ్ల సురేష్ మామిడి శెట్టి సత్యనారాయణ కందుకూరి విశ్వరూప చారి డైరెక్టర్లుగా ఎన్నికయ్యారు

# సిరిసిల్ల తెలంగాణ ఉద్యమకారిణి మృతి



విజేత కరీంనగర్ ప్రతినిధి : తెలంగాణ ఉద్యమకారిని సిరిసిల్ల పట్టణానికి చెందిన గాలిపల్లి దత్తు భాయ్ 70 శుక్రవారం గత నాలుగు రోజులుగా తీవ్రమైన ఎండ వేడిమి నిధి ఎదుర్కొన్న దత్తు భాయ్ మధ్యాహ్నం ఇంట్లోనే అస్వస్థతకు గురై తుది శ్వాస విడిచారు ఆమె మృతి పట్ల వి ఆర్ ఎస్ నాయకులు తెలంగాణ ఉద్యమకారులు దిగ్భ్రాంతి వ్యక్తం చేసి సంతాపం ప్రకటించారు 2001లో కేసీఆర్ పార్టీ పెట్టినప్పటి నుంచి గులాబీ పార్టీలో చేరి తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు 2009 నుంచి కేటీఆర్ తో కలిసి పని చేశారు.

# విజేత కరీంనగర్

కరీంనగర్ , పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

# రైళ్ల రాకపోకలు రద్దు



విజేత, కరీంనగర్ ప్రతినిధి : కరీంనగర్ రైల్వే స్టేషన్ కేంద్రంగా నడిచే పలు రైళ్ల రాకపోకలను రైల్వే అధికారులు రద్దు చేశారు ఈనెల 23 24 25 30 31 వ తేదీలలో అలాగే జూన్ 1 నా సిర్పూర్ కరీంనగర్ కరీంనగర్ నుండి సిర్పూర్ 67771,67772 కరీంనగర్ నుండి బోధన్ బోధన్ నుండి కరీంనగర్ 67773,87774 రైలు రద్దు చేయబడ్డాయి అలాగే ఈనెల 24 31వ తేదీలలో కాచిగూడ నుండి కరీంనగర్ కరీంనగర్ నుండి కాచిగూడ 77649,77650 రైలు కూడా రద్దు అయినట్లు అధికారులు తెలిపారు ప్రయాణికులు ఈ మార్పులను గమనించాలని కోరారు

# రెడ్ అలర్ట్.. మరో నాలుగు రోజులు జాగ్రత్త



విజేత, కరీంనగర్ : భానుడు ఉగ్రరూపానికి తెలంగాణ నిప్పుల కుంపటిలా మారింది ఈ మేరకు వచ్చే నాలుగు రోజులపాటు ఎండల తీవ్రత పెరగనుందని ఐఎండి విపత్తు నిర్వహణ సంస్థ హెచ్చరించింది రాష్ట్రంలోని 18 జిల్లాలకు వాతావరణ శాఖ అత్యంత ప్రమాదకరమైన రెడ్ అలర్ట్ జారీ చేసింది కరీంనగర్ అదిలాబాద్ నిజాంబాద్ వరంగల్ సహా పలు జిల్లాల ప్రజలు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు బయటకు రావద్దని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ సూచించింది

# మక్క రైతుల ఆందోళన కొనుగోలు చేయాలని డిమాండ్



విజేత, కరీంనగర్ ప్రతినిధి : కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణం లో మొక్క రైతులు రోడ్డెక్కారు 15 రోజులుగా మార్కెట్ కు తెచ్చిన మొక్కజొన్న వడ్లను కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ రోడ్డుపై బైఠాయించారు భూపాలపల్లి జిల్లాకు చెందిన రైతులు వడ్లకు కూడా జమ్మికుంట హుజరాబాద్ లోని మిల్లులకు ట్రక్ సీట్లు ఇచ్చిన స్టాక్ ఉందని కొనుగోలు చేయబోమని మిల్లు యజమానులు చెప్పడంతో రైతులు రెండు రోజులుగా మిల్లుల చుట్టూ తిరుగుతున్నారు అధికారుల హామీతో ఆందోళన విరమించారు.

# రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణంలో జాప్యం పై ప్రజల ఆగ్రహం



విజేత కరీంనగర్ ప్రతినిధి : కరీంనగర్ నగరంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి ఆర్ఓవి నిర్మాణ పనులు మందకోడిగా సాగుతున్నడంతో స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు 2023లో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు రాజకీయ పార్టీల మధ్య క్రెడిట్ పోరాటానికి వేదికగా మారిందని దీనివల్లే పనులు ఆలస్యం అవుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు మూడేళ్లు గడిచిన పనులు పూర్తి కాకపోవడంతో ట్రాఫిక్ సమస్యలు పెరిగి వ్యాపారులు 50 శాతం వరకు నష్టపోతున్నారని బాధితులు చెబుతున్నారు ప్రతిరోజు వేలాది వాహనదారులు ట్రాఫిక్ లో ఇబ్బందులు పడుతుండగా అత్యవసర సేవలకు కూడా ఆటంకం కలుగుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

విజేత
ఖమ్మం
ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# మండల కాంగ్రెస్ పార్టీలో తారాస్థాయికి చేరిన అంతర్యుద్ధం

## - పాత కాంగ్రెస్ నేతల పయనం ఎటు..?





విజేత తల్లాడ : గత కొన్ని రోజులుగా తల్లడ మండల కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న అంతర్యుద్ధం తారాస్థాయికి చేరుకుంది.గత పది సంవత్సరాలుగాకాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోయినా అనేక కష్టనష్టాలకు ఓర్చి కాంగ్రెస్ పార్టీని అధికారంలోనికి తీసుకొచ్చిన నాయకులకు నియోజకవర్గ బాధ్యులు పదవుల విషయంలో, ప్రాధాన్యం ఇవ్వకుండా మొండి చేయి చూపటంతో, టిఆర్ఎస్ పార్టీ నుంచి తనతో పాటు కాంగ్రెస్లో జాయిన్ అయిన నాయకులకు మాత్రమే ప్రాధాన్యం కల్పించడంతో,గత ప్రభుత్వంలో అనేక కేసులు ఎదుర్కొని కాంగ్రెస్ పార్టీని కష్టకాలంలో ఆదుకున్న నాయకులకు ప్రాధాన్యం లేకుండా చేస్తుండడంతో డాక్టర్ మట్టా దయానంద్ ఒంటెద్దు పోకడలతో, కాంగ్రెస్ పార్టీకే కాక కార్యకర్తలకు తీవ్ర అన్యాయం చేస్తుండటంతో తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు ఇటీవల హైదరాబాదులో కాంగ్రెస్ అధిష్టానానికి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి ఫిర్యాదు చేయడంతో అధిష్టానం కాంగ్రెస్ పార్టీ పదవులు, నూతన సొసైటీ అధ్యక్షుల నియామకాలను నిలుపుదల చేయడంతో విధి లేక మొక్కుబడిగా సత్తుపల్లిలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తల్లాడ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం పేరిట సభ నిర్వహించి అందులో తనకు అనుకూలమైన కార్యకర్తలతో సీనియర్ కాంగ్రెస్ నాయకులను అసభ్యకరంగా పలు దూషణలు చేయించడంతో , సమావేశంలో వాతావరణం వేడెక్కిఅక్కడి సభ అర్ధాంతరంగా తోపులాట జరిగి ఎక్కువమంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మనస్థాపం చెంది అక్కడి సభ నుంచి వెళ్లిపోవడం జరిగింది. అయినను దయానంద్ ప్రవర్తనలో మార్పు రాకపోగా పక్షపాత ధోరణితో, వర్గ రాజకీయాలకు తావిచ్చి, కక్ష సాధింపు ధోరణితో ప్రవర్తిస్తుండటంతో విసిగి వేసారిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్తలు నేడు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాపా అప్పయ్య ఇంటి వద్ద పాత తరం కాంగ్రెస్ నాయకులు అందరూ మండల పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ అధ్యక్షతన సమావేశమై భవిష్యత్ కార్యాచరణ నిర్ణయాలను గురించి చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మలీదు కోటేశ్వరరావు, తూము వీరభద్రరావు, సొసైటీ చైర్మన్ గంగాదేవిపాడు, నారాపోగు వెంకట్ , మాజీ సర్పంచ్, ఎర్రమల రామ్మోహన్ రెడ్డి ,సర్పంచ్ ముద్దునూరు, కిరణ్ కుమార్ కటికి సర్పంచ్ మల్లారం, దమ్మలపాటి ప్రకాష్ రావు, మువ్వ రోశయ్య, అడపా అనిల్ యూత్ కాంగ్రెస్ నాయకులు, గుజ్జర్లపూడి చింటూ వైస్ ప్రెసిడెంట్ మంగాపురం, చిత్తలూరి రమేష్ ఐ ఎన్ టి యు సి ప్రెసిడెంట్, గోగుల రాఘవ బిసి సెల్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ , ధర్మ సోత్ దశరద్ నాయక్ లు మాట్లాడుతూ పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు ఆదుకొన్న పాత కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పార్టీ పదవుల్లో ప్రాధాన్యత కల్పించాలని ,వర్గ విభేదాల వల్ల ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో అనేక పంచాయతీలను కోల్పోవడం జరిగిందని, దీనికి కారణం నాయకుల ఒంటెద్దు పోకడలు కారణమని కనీసం రాబోయే ఎంపీటీసీ మరియు జడ్పిటిసి ఎన్నికలలో అందరూ సమన్వయంతో కృషిచేసి ముందుకు పోవాలని ముక్త కంఠంతో కోరినారు. లేకపోతే తమ దారి తాము చూసుకుంటామని గ్రామస్థాయి నాయకులకు కనీస గుర్తింపు లేకపోవడం, అభివృద్ధి పనులకు సైతం ఆహ్వానించకుండా శుభకార్యాల విషయంలో కూడా రాజకీయాలు చూపిస్తూ అసలైన కార్యకర్తలను విస్మరిస్తూ ఇప్పటికైనా గ్రూప్ రాజకీయాలు లేకుండా అందర్నీ కలుపుకొని పోవాలని కోరినారు. ఇప్పటికైనా మేల్కొని ఏకపక్ష ధోరణి విడనాడి సమర్థులైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్తలను గుర్తించి పార్టీ పదవుల్లో వివిధ నామినేటెడ్ పార్టీ పదవుల్లో తగిన ప్రాధాన్యత ఇవ్వవలసినదిగా కోరుతూ ఈ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లాడ మండలంలోని అన్ని గ్రామాల నుంచి అధిక సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామ దీపికల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

## - సిఐటియు డిమాండ్

- గ్రామ దీపికలకు కనీస వేతనం 20000/- ఇవ్వాలి
- ఉద్యోగ భద్రత కల్పించాలి



విజేత, సత్తుపల్లి : సత్తుపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో తాసిల్దార్ కార్యాలయం దగ్గర రిలే నిరాహార దీక్షలో నిర్వహిస్తున్న గ్రామ దీపికలకు సిఐటియు జిల్లా కోశాధికారి చలమాల విఠల్రావు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కొలిక పోగు సర్వేశ్వరరావు గ్రామ దీపికల జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మెకు మద్దతు తెలియజేసి వాళ్ళ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు సేవలందిస్తున్న గ్రామ దీపికల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. గ్రామ స్థాయిలో అనేక బాధ్యతలు నిర్వర్తిస్తున్నప్పటికీ గ్రామ దీపికలకు తగిన వేతనాలు, ఉద్యోగ భద్రత, సంక్షేమ సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు.గ్రామాల్లో ప్రజలకు ప్రభుత్వ పథకాల సమాచారం అందించడం, సర్వేలు నిర్వహించడం, వివిధ శాఖల పనుల్లో సహకరించడం వంటి కీలక బాధ్యతలు గ్రామ దీపికలు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. అయితే వారికి కనీస వేతనం కూడా అందకపోవడం బాధాకరమన్నారు.గ్రామ దీపికలకు కనీస వేతనం అమలు చేయడంతో పాటు ఉద్యోగ భద్రత, ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేసి, పని ఒత్తిడిని తగ్గించే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సత్తుపల్లి రూరల్ కన్వీనర్ కావూరి వెంకటేశ్వరరావు సంతోష్ ట్.సరోజినీ, కే.సుజాత, స్రవంతి, జామున, రాణి,జమలమ్మ,ధనలక్ష్మి,కృష్ణవేణి.చిట్టెమ్మ,ముంతాజ్ మరియు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ కూలీల సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్



విజేత, సత్తుపల్లి : వేంసూరు మేజర్ గ్రామ పంచాయతీలో పర్యటించి ఉపాధి హామీ కూలీల సమస్యలను ఎమ్మెల్యే స్వయంగా తెలుసుకున్నారు. గ్రామ చెరువు వద్ద పనులు నిర్వహిస్తున్న సుమారు 200 మంది ఉపాధి హామీ కూలీలను కలుసుకుని వారి సమస్యలు, ఇబ్బందులపై ఆరా తీశారు. గ్రామ సర్పంచ్ ఫక్రుద్దీన్, ఎమ్మార్వో, ఎంపీడీఓలతో కలిసి పనులు జరుగుతున్న ప్రాంతానికి వెళ్లిన ఎమ్మెల్యే, కూలీలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఉపాధి హామీ పనుల నిర్వహణ, వేతనాల జమలో ఎదురవుతున్న ఇబ్బందులు, బ్యాంకు ఖాతాలకు సంబంధించిన సమస్యలు, ఆరోగ్య పరమైన అంశాలపై కూలీలు తెలిపిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరించాలని సూచించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అమలవుతున్న పథకాలు ప్రజలకు చేరేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఉపాధి హామీ కూలీల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే రాగమయి దయానంద్ మెడికల్ కిట్లు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అలాగే కూలీలకు స్వయంగా టిఫిన్లు వడ్డించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత మంజూరుతో పాటు కొత్త పింఛన్ల పంపిణీ చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అనంతరం వేంసూరు గ్రామానికి చెందిన మోరంపూడి భాస్కరరావు సతీమణిని పరామర్శించిన ఎమ్మెల్యే, వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని అవసరమైన సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, గ్రామ సర్పంచ్ ఫక్రుద్దీన్, ఎమ్మార్వో, ఎంపీడీఓ, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి సోమిరెడ్డి, ఉపసర్పంచ్, సీనియర్ నాయకులు దుగ్గిరాల అశోక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, కందుకూరు సొసైటీ చైర్మన్ గొర్ల సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు, మహిళలు, యువత, గ్రామస్తులు, ఉపాధి హామీ కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాలిసెట్-2026లో సత్తుపల్లి విజినరీ కోచింగ్ సెంటర్ ఘన విజయం

## - రాష్ట్ర ప్రథమ ర్యాంక్ సాధించిన మహమ్మద్ అర్ఫాజ్ అలీ





విజేత, సత్తుపల్లి : తెలంగాణ పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (పాలిసెట్–2026) ఫలితాల్లో సత్తుపల్లి పట్టణంలోని విజినరీ పాలిటెక్నిక్ కోచింగ్ సెంటర్ అద్భుత విజయాన్ని నమోదు చేసింది. సంస్థ విద్యార్థి మహమ్మద్ అర్ఫాజ్ అలీ రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంక్ సాధించి సత్తుపల్లి పేరును రాష్ట్రవ్యాప్తంగా నిలబెట్టాడు.సాధారణ పేద కుటుంబానికి చెందిన మహమ్మద్ అర్ఫాజ్ అలీ, తన తల్లిదండ్రులు మహ్మద్ అఫ్జల్ మరియు మహ్మద్ పర్వీన్ ఫాతిమా అందించిన ప్రోత్సాహం, తన కృషి, పట్టుదలతో ఈ అరుదైన ఘనతను సాధించాడు. పేదరికం ప్రతిభకు అడ్డంకి కాదని ఆయన విజయంతో మరోసారి నిరూపితమైంది.ఈ ఏడాది పాలిసెట్ ఫలితాల్లో విజినరీ కోచింగ్ సెంటర్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. సంస్థలో శిక్షణ పొందిన 47 మంది విద్యార్థులు పరీక్షకు హాజరై, 47 మంది ఉత్తీర్ణత సాధించడం విశేషం. 100 శాతం ఉత్తీర్ణత నమోదు చేయడం ద్వారా సంస్థ తన విద్యా ప్రమాణాలను మరోసారి చాటుకుంది. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్లు జొన్నలగడ్డ రాజు, కంచపోగు గోపాల్ రావు, ఖమ్మంపాటి రామకృష్ణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థులు సైతం ఉన్నత ఫలితాలు సాధించేలా ప్రత్యేక శ్రద్ధతో శిక్షణ అందించామని తెలిపారు. విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల సహకారం, అధ్యాపకుల అంకితభావం కలిసివచ్చి రాష్ట్ర స్థాయి ప్రథమ ర్యాంక్ సాధించే అవకాశం కల్పించాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రథమ ర్యాంక్ సాధించిన మహమ్మద్ అర్ఫాజ్ అలీతో పాటు ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను సంస్థ డైరెక్టర్లు, అధ్యాపక బృందం ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా సంస్థ సిబ్బంది కరిముల్లా, తేజ, రేష్మ, మానస విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే తమపై నమ్మకం ఉంచి పిల్లలను సంస్థలో చేర్పించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.పాలిసెట్–2026 ఫలితాల్లో సాధించిన ఈ ఘన విజయం ద్వారా విజినరీ కోచింగ్ సెంటర్ సత్తుపల్లి విద్యా రంగంలో మరో మైలురాయిని చేరుకుంది. రాష్ట్ర ప్రథమ ర్యాంక్తో పాటు 100 శాతం ఉత్తీర్ణత సాధించడం స్థానిక విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలిచింది.

# మొగరాలగుప్పలో ముగిసిన "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమం



విజేత, ములకలపల్లి : అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల, ములకలపల్లి వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమం మూకామామిడి పంచాయతీ మొగరాలగుప్ప గ్రామంలో విజయవంతంగా ముగిసింది.వ్యవసాయ పరిశోధనలను ల్యాబ్లకే పరిమితం చేయకుండా నేరుగా రైతుల వద్దకే తీసుకురావడమే లక్ష్యమని అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జె. హేమంత కుమార్ తెలిపారు. ఒకే పంటపై ఆధారపడకుండా ఆయిల్ పామ్, మిరప, పప్పుధాన్యాల సాగు వైపు రైతులు మొగ్గు చూపాలని ఆయన సూచించారు. పెట్టుబడి ఖర్చు తగ్గించుకోవడానికి రసాయన ఎరువులు, యూరియా వాడకం తగ్గించాలని, భూసార పరీక్షలు చేయించుకోవాలని కోరారు. అలాగే విత్తనాలు కొనేటప్పుడు లైసెన్స్ డీలర్ల దగ్గర తప్పనిసరిగా రసీదు తీసుకోవాలన్నారు. రైతులకు సబ్సిడీ విత్తనాలు, వ్యవసాయ పరికరాల పంపిణీని వేగవంతం చేస్తున్నామని మండల వ్యవసాయ అధికారి అరుణ్ బాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోర్స ఆదిలక్ష్మి , ఏఈఓలు రాహుల్, రజనీకాంత్, రమేష్, వార్డు సభ్యులు రాజ్ కుమార్, పావని, మంగమ్మ, శ్రీ కృష్ణ మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

విజేత మెదక్
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

# జగద్గురు ఇష్టలింగ పూజలో చిన్నారి గంధం నాగ ధృతి

విజేత,సంగారెడ్డి ప్రతినిధి : లింగదీక్షలు అందజేస్తున్న శ్రీశైల జగద్గురు.. ఇష్టలింగ పూజలో పాల్గొన్న చిన్నారి గంధం నాగధృతి కూకట్పల్లిలో శ్రీశైల జగద్గురు వారి సాన్నిధ్యంలో నిర్వహించిన ఇష్టలింగ పూజ కార్యక్రమంలో రెండేళ్ల చిన్నారి గంధం నాగధృతి భక్తిశ్రద్ధలతో పాల్గొంది. ఈ సందర్భంగా జగద్గురు వారు భక్తులకు లింగదీక్షలు అందజేస్తూ శైవ సంప్రదాయ విశిష్టతను వివరించారు.చిన్న వయస్సులోనే ఆధ్యాత్మిక భావనతో ఇష్టలింగ పూజలో పాల్గొన్న నాగధృతిని జగద్గురు వారు ఆశీర్వదించారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు చిన్నారి భక్తిని అభినందిస్తూ, సనాతన ధర్మ విలువలను చిన్ననాటి నుంచే పిల్లలకు పరిచయం చేయడం ఆనందదాయకమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా చిన్నారి గంధం నాగధృతికి జగద్గురు వారి ఆశీస్సులు లభించగా, కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి కృప కోసం ప్రార్థనలు చేశారు. కార్యక్రమం భక్తి పారవశ్యంతో ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో ఆలిండియా వీరశైవ మహాసభ ఉపాధ్యక్షురాలు గంధం అమరావతి, సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం



సహోదరులు అన్నిశెట్టి జయప్రకాశ్, యువజన నాయకులు గంధం శ్రవణ్ కుమార్

## జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారం
## - సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్





విజేత,సంగారెడ్డి ప్రతినిధి : అభివృద్ధి పనుల వేగవంతం కోసం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి కలిసి కలిశారు.ఈ సందర్భంగా జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ జహీరాబాద్ నియోజకవర్గంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, కొత్త బోర్‌వెల్స్ మంజూరు చేసి సమస్యను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్‌ను కోరారు. అలాగే ఎమ్మెల్యే కోట కింద 40 శాతం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.జహీరాబాద్ నుంచి గౌసాబాద్, జహీరాబాద్ నుంచి బోనస్‌పూర్–తాండూర్ రోడ్డు, జహీరాబాద్ నుంచి అల్గోల్, దిగ్వల్ నుంచి సరసంఘం వరకు ఉన్న ప్రధాన రహదారులు దెబ్బతిన్నాయని, వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు. పూర్తయిన వేజ్–నాన్‌వేజ్ మార్కెట్ యార్డును ప్రజల వినియోగంలోకి తీసుకురావాలని కూడా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తన నియోజకవర్గంలో నెలకొన్న ఇరిగేషన్ సమస్యలను కలెక్టర్‌కు వివరించారు. సాగునీటి ఇబ్బందులతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, సంబంధిత శాఖలతో సమన్వయం చేసి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు.సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ జొన్నల కొనుగోలు విషయంలో రైతులకు అన్యాయం జరుగుతోందన్నారు. ఒక ఎకరానికి 30 నుంచి 35 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తున్నప్పటికీ ప్రభుత్వం కేవలం 10 క్వింటాళ్లను మాత్రమే కొనుగోలు చేస్తోందని తెలిపారు. కనీసం ఎకరానికి 20 క్వింటాళ్ల వరకు ఎలాంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.అనంతరం సంగారెడ్డి నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, రోడ్లు, తాగునీరు, మౌలిక వసతుల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి త్వరితగతిన పరిష్కరించాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సమస్యలను పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యేలకు హామీ ఇచ్చారు.కార్యక్రమలో మండల అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, తట్టు నారాయణ, మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి , చింత సాయినాథ్, గోవర్ధన్ నాయక్ , సర్పంచ్ హరివర్ధన్ ఉన్నారు .

# ఎల్లారెడ్డిపల్లిలో భారీ అగ్ని ప్రమాదం..
## - తీవ్రమైన మొక్కజొన్న పంట నష్టం

- **మొట్లపల్లిలో ప్రారంభమైన అగ్ని ప్రమాదం.. ఎల్లారెడ్డిపల్లికి వ్యాపించింది**
- **రోడ్లపై ఆరబోసిన మొక్కజొన్న పంటకు ప్రమాదవశాత్తు అంటుకున్న మంటలు**
- **అగ్ని ప్రమాదం జరిగిన సంఘటన ప్రదేశాన్ని సందర్శించిన తహసిల్దార్ జాలీ సునీతా రెడ్డి, ఎంపీడీవో గొడిశాల సురేందర్ గౌడ్**



విజేత, మొగుళ్ళపల్లి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని ఎల్లారెడ్డిపల్లిలో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకోవడంతో..తీవ్రమైన మొక్కజొన్న పంట నష్టం వాటిల్లింది. మండలంలోని మొట్లపల్లి గ్రామం గ్రామం నుండి ప్రారంభమైన అగ్ని ప్రమాదం..ఎల్లారెడ్డి పల్లికి వ్యాపించడంతో..రోడ్లపై ఆరబోసిన మొక్కజొన్న పంటకు ప్రమాదవశాత్తు మంటలు అంటుకొని నలుగురు రైతులకు చెందిన మొక్కజొన్న పంట పూర్తిగా కాలీ బూడిదైపోయింది. దీంతో మంటలు ఇతర రైతులకు చెందిన పంటలలో గానీ, గ్రామంలో గానీ వ్యాపించకుండా పిడిసిల్ల గ్రామ సర్పంచ్ నైనకంటి మమత–ప్రభాకర్ రెడ్డి, నల్లా అరుణ–లింగారెడ్డిలు సమయస్ఫూర్తితో వ్యవహరించి, ఆయా గ్రామాల నుండి వాటర్ ట్యాంకర్లను తెప్పించి మంటలను అదుపులోకి తేవడంతో గ్రామస్థులు, రైతులు ఊపిరి పీల్చుకున్నారు. చేతికొచ్చిన నలుగురి రైతుల పంట అగ్ని దేవుడికి ఆహుతై..చేజారిపోవడంతో..రైతన్నలు బోరున విలపించారు. ఎల్లారెడ్డి పల్లి గ్రామానికి చెందిన వనపర్తి రమేష్ 40 క్వింటాళ్లు, పిడిసిల్ల గ్రామానికి చెందిన నైనకంటి కృష్ణారెడ్డి 15 క్వింటాళ్లు, ఎల్లారెడ్డి పల్లి గ్రామానికి చెందిన కదుర్ల రాజిరెడ్డి 18 క్వింటాళ్లు, అదే గ్రామానికి చెందిన మేకల రాజు 12 క్వింటాళ్ల మొక్కజొన్న పంటలు పూర్తిగా కాలీ బూడిదైపోవడంతో..రైతులు రోడ్డున పడాల్సిన దుస్థితి ఏర్పడింది. అదేవిధంగా ఇరు గ్రామాల రైతులకు చెందిన కరెంట్ వైర్లు, పైపులు, మోటార్లు, స్టార్టర్లు మొత్తం కాలీ బూడిదైపోవడంతో..రైతన్నలు తీవ్రంగా నష్టపోయారు. ఇట్టి సంఘటనపై ప్రభుత్వం ఆదరించి ఆదుకోకపోతే..తమకు పెరుగన్నం బదులు..పురుగుల అన్నం తినాల్సిన దుస్థితి ఏర్పడుతుందని వారు కన్నీటి పర్యంతంలో విలపించారు. కాగా సంఘటన స్థలాన్ని మొగుళ్ళపల్లి తహసిలార్ జాలీ సునీతారెడ్డి, ఎంపీడీవో గొడిశాల సురేందర్ గౌడ్ లు సందర్శించి..సంఘటన జరిగిన తీరును రైతులను అడిగి తెలుసుకున్నారు. ఆధర్య పడొద్దు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగిన న్యాయం చేస్తామని ఈ సందర్భంగా వారు రైతులకు భరోసాను కల్పించారు.

## "నమస్తే ఎమ్మెల్యే సార్" అంటూ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ను ఆప్యాయంగా పలకరించిన చిన్నారులు



విజేత, సంగారెడ్డి ప్రతినిధి : సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ను క్యాంపు కార్యాలయంలో కలిసిన చిన్నారులు ఆప్యాయంగా "నమస్తే ఎమ్మెల్యే సార్" అంటూ పలకరించారు. చిన్నారుల అభివాదానికి ఎమ్మెల్యే చిరునవ్వుతో స్పందిస్తూ వారితో సరదాగా ముచ్చటించారు.ఈ సందర్భంగా చిన్నారుల చదువులు, అభిరుచుల గురించి అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్ , మంచి విద్యతో పాటు సంస్కారం కూడా ఎంతో ముఖ్యమని సూచించారు. పిల్లలతో ఎంతో ఆత్మీయంగా మాట్లాడిన ఎమ్మెల్యేను చూసి అక్కడున్న వారు ఆనందం వ్యక్తం చేశారు.ప్రజలతో ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడిగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ వ్యవహరిస్తున్నారని స్థానికులు పేర్కొన్నారు.

## కొడపాకలో ఆచరణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంప్





విజేత, పాపన్నపేట: పాపన్నపేట మండల పరిధిలోని కొడపాక గ్రామం లో శనివారం ఆచరణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పిల్లలకు సమ్మర్ క్యాంప్ నిర్వహించారు. కొడపాక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శని,ఆదివారాలలో రెండు రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. సమ్మర్ క్యాంప్‌లో పిల్లలకు క్రీడలు, ఆటలు, కెరీర్ గైడెన్స్, విద్య యొక్క ప్రాముఖ్యత, నైతిక విలువలు, డ్రాయింగ్, పెయింటింగ్, ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్,సృజనాత్మక తదితర అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. క్రీడలు, ఇతర సాహిత్య పోటీలలో విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు పాఠశాల యాజమాన్యం, గ్రామ పెద్దలు సహకరిస్తున్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆరోగ్యం , గ్రామ సర్పంచ్ పంకజ కాశీనాథ్ రావు పూర్తి సహకారం అందించడం పట్ల ట్రస్ట్ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రవీణ్, నాగేశ్వరరావు, నాయుడు, పిఈటి ప్రసాద్, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## గణపేశ్వరాలయం కోటగుళ్లలో క్లీన్ డే





విజేత, గణపురం : గణపురం మండలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా ప్రణాళిక లో భాగంగా జిల్లా టూరిజం, పురావస్తు శాఖ లోఆధ్వర్యంలోగణపేశ్వరాలయం కోటగుళ్లలో శనివారం క్లీన్ డే నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కోటగుళ్లలో పరిసరాలను క్రీడాకారులు చెత్త చెదారం తొలగించారు. కార్యక్రమంలో పురావస్తు శాఖ ఏడి బుజ్జి సెక్యూరిటీ నల్లగొండ రాజు గౌడ్ , సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు రవీందర్ , క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

విజేత నల్గొండ
నల్గొండ, సూర్యపేట, యాదాద్రి భువనగిరి

## నిరుపేద కుటుంబ మహిళకు ఆర్కె ఫౌండేషన్ బిఆర్ఎస్ నాయకులు వడ్త్య రమేష్ అర్థిక సహాయం అందజేత



విజేత, దేవరకొండ : నేరడగొమ్మ మండలం పేద కుటుంబాలకు ఆర్ కె ఫౌండేషన్ స్వాజన్యంతో బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ కలిసి 15, వేల రూపాయల అర్థిక సహాయం అందజేశారు అనంతరం వారి కుటుంబ పరిస్థితి నీ చూసి వారి నూతన గృహ నిర్మాణం కోసం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 50 బస్తాలు సిమెంట్ ఇప్పించడం జరిగిందిఈ కార్యక్రమంలో ఆర్ కె ఫౌండేషన్ చైర్మన్ రామ కృష్ణ, బి ఆర్ ఎస్ పార్టీ పిఎసిఎస్ చైర్మన్ బాలయ్య, మాజీ ఎంపీపీ అరకంటి రాములు,నేరడ గొమ్మ సర్పంచ్ పులికంటి సుధాకర్, అరెకంటి విజయ్ , చర్చి పాస్టర్ ప్రసాద్, ఆర్ కె ఫౌండేషన్ సభ్యులు ఎరగదిండ్ల రామ కృష్ణ,పొట్ట విజయ్, కరాట శ్రీనివాస్, జరుపల లింగం, గార్లపాటి శ్రీనివాస్, అరేకంటి యేసయ్య, తదితరులు పాల్గొన్నారు

## వివోఏల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



విజేత, వలిగొండ : వీవోఏ లు తమ సమస్యల ను పరిష్కరించాలని కోరుతూ కొద్ది రోజుల నుండి వెలుగు కార్యాల యం వద్ద నిరసన కార్యక్రమం చేపడుతున్న విషయం తెలిసిందే. ఎమ్మెల్యే వలిగొండ లోని ఒక కార్యక్రమానికి వస్తు న్నారని సమాచారం మేరకు ఆయనను కలిసి వలిగొండలోని స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నివాసం వద్ద తమ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని వినతి పత్రం అందజే శారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న నిరుపేద మహిళ లకు పొదుపు సంఘాలుగా ఏర్పాటుచేసి వారి అభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు. వీవోఏల కాలపరిమితి సర్క్యులర్‌ను రద్దుచేసి ఉద్యోగాలకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. వేతన బకాయిలు చెల్లించాలని, యూనిఫాం, గుర్తింపు కార్డులు ప్రభుత్వమే భరించాలన్నారు. వేతనాలు నేరుగా తమ ఖాతా లోకి జమచేయాలని, కనీసం రూ.10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి, కనీస వేతనం రూ.20వేలు చెల్లించాలని కోరారు. అదేవిధంగా అర్హులైన వివోలను సీసీలుగా ప్రమోషన్ కల్పించాలన్నారు. అనంతరం విన తిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మడుగుల నిర్మల అనపర్తి బిక్షపతి, మద్దెల ఇందిర, చేకూరి బాలమని బొడ్డుపల్లి రమణ నవనీత శ్రీలత వనజ పద్మ, సిద్దమ్మ, లావణ్య జంగయ్య, నరసింహ, బాలరాజు, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వొకేషనల్ ట్రైనర్ అశోక్ కుమార్‌కు జాతీయ స్థాయి ప్రతిష్టాత్మక అవార్డు



విజేత, దేవరకొండ : నల్లగొండ జిల్లా కొండ మ ల్లేప ల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల కీర్తి ప్రతిష్టలు జాతీయ స్థాయికి చేరాయి. పాఠశాలలో వొకేష నల్ ట్రైనర్‌గా విధులు నిర్వహిస్తున్న కె. అశోక్ కుమార్ దేశవ్యాప్తంగా నిర్వహించిన ప్రతిష్టాత్మక 5వ భారత్ స్మార్ట్ కంక్లేవ్ లో అత్యుత్తమ ప్రతిభ పురస్కారం 2025-2026 అవార్డును అందుకున్నారు. తెలంగాణ రాష్ట్రం తరపున ఈ అత్యుత్తమ అవార్డుకు ఆయన ఎంపిక కావడం పాఠశాలకే కాకుండా యావత్ నల్లగొండ జిల్లాకే గర్వకా రణంగా నిలిచింది ప్రస్తుత ఆధునిక కాలానికి అనుగుణంగా విద్యార్థులకు కేవలం పుస్తక జ్ఞానమే కాకుండా, భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడే సాంకేతిక విద్యను అందించడంలో అశోక్ కుమార్ విశేష కృషి చేస్తున్నారు. పాఠశాల విద్యార్థులకు రోబో టెక్నాలజీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏఐ స్కిల్ ఎద్యుకేషన్ ఇన్నోవేషన్ వంటి సరికొత్త సబ్జెక్టులపై ప్రత్యేక శిక్షణ ఇస్తూ, వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీస్తూ ఉన్నతమైన భవిష్యత్తుకు దిశానిర్దేశం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను అంతర్జాతీయ స్థాయి సాంకేతికత వైపు నడిపిస్తున్న ఆయన సేవలు ఎంతో అభినందనీయమైనవి.ఈ ఘన విజయం సాధించిన సందర్భంగా ఏఐసెక్టు స్టేట్ వొకేషన్స్ కోఆర్డినేటర్ బి. సాంబశివరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. నాగేశ్వరరావు , ఉపాధ్యాయ బృందం అశోక్ కుమార్ ను ఘనంగా సత్కరించి, హృదయపూర్వక అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో ఆయన మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ప్రభుత్వ పాఠశాల విద్యా ర్థులను మరింత తీర్చిదిద్దాలని వారు ఆకాంక్షించారు

# సీనియర్ సిటిజన్ మండల నూతన కమిటీ ఎన్నిక



విజేత, తుర్కపల్లి : తుర్కపల్లి మండల కేంద్రంలో శనివారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ మండల నూతన కమిటీని జిల్లా అధ్యక్షుడు ఎర్రగుంట్ల వెంకటేశం ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండల నూతన అధ్యక్షునిగా డాక్టర్ అంబటి చెన్న కిష్టయ్య, ఉపాధ్యక్షులుగా సింగిరెడ్డి నరసింహారెడ్డి, నక్క శ్రీశైలం, తునికి మహిరెడ్డి, పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా కొమ్మిరి శెట్టి నరసింహులు సంయుక్త కార్యదర్శిగా పలుగుల దశరథ, ప్రచార కార్యదర్శిగా సిద్ధి రామాచారి, కోశాధికారులుగా పోరెడ్డి మహిపాల్ రెడ్డి, ఆకుల బాలరాజు, సభ్యులుగా గొల్ల కేతమ్మ, కోడూరి ఆంజనేయులు, కసిరబోయిన గోపాల్ ,గడిపే ఇస్తారి, దిరావత్ బిచ్చు, ముఖ్య సలహా అధికారిగా పడాల చంద్రం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ పిల్లలను కనిపించి ప్రయోజకులుగా ఎదగడానికి సర్వశక్తులు ధారపోసిన తల్లిదండ్రులను జీవిత చరమాంకంలో ఆ పిల్లలు వారిని అవమాన పరుస్తూ, నిత్యం వేధింపులకు గురి చేస్తున్నారని ఇది అత్యంత బాధాకరమైన విషయం అని అన్నారు. వయోవృద్ధులు తమ పిల్లలనుండే కాకుండా సేవకులు ఇరుగుపొరుగు వారి నుండి వేధింపులకు గురవుతున్నారని అన్నారు. ఆస్తుల కోసం వేధింపులకు గురి చేస్తున్నారని పోషణ చేయకుండా గురి చేస్తున్నారని, వైద్య చికిత్సల ఖర్చు పెట్టకుండా వేధింపులకు గురి చేస్తున్నారని ,ఇతర కారణాల వల్ల వేధింపులు గురి చేస్తున్నారని, ఇట్టి నివారణకు వేధింపులకు గురైన వయోవృద్ధులకు సంఘం అనేక విధాలుగా తోడ్పడుతుందని అన్నారు. కుటుంబ సభ్యులు వయోవృద్ధుల పట్ల శ్రద్ధ తీసుకోవాలని, వారి అవసరాలను తీర్చాలని సమాజంలో వయోవృద్ధుల పట్ల గౌరవం అవగాహన పెంచాలని వేధింపులకు గురి అయిన వయోవృద్ధులకు సహాయం చేయడానికి వారిని రక్షించడానికి చర్యలు తీసుకోవాలని, వయోవృద్ధుల వేధింపులకు వ్యతిరేకంగా చట్టాలను ప్రతిష్టంగా అమలు పరచాలని కోరారు. వయోవృద్ధుల సంరక్షణ చట్టం 2007 నిబంధనలు, నేర నివారణ చట్టం 1983 ప్రకారం చర్యలు తీసుకోబడునని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సాదినేని దశరథ, మండలంలోని వివిధ గ్రామాల సీనియర్ సిటిజన్ సభ్యులు పాల్గొన్నారు

# మిల్లర్లు ధాన్యం దిగుమతి ప్రక్రియలో వేగం పెంచాలి

- **ప్రతి గింజను కొనుగోలు చేస్తాం**
- **రైతులకు ఇబ్బందులు కలిగించవద్దు**
- **భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**





విజేత, వలిగొండ : రైస్ మిల్లర్లు ధాన్యం దిగుమతి ప్రక్రియను వేగం చేసి రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.వలిగొండ మండల కేంద్రంలోని హనుమాన్, లక్ష్మీ నర్సింహ స్వామి రైస్ మిల్లులను శనివారం రోజున భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మిల్లర్లతో మాట్లాడి ధాన్యం కొనుగోలు, నిల్వలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించిన ధాన్యం మిల్లుల్లో నిల్వ ఉండటానికి ప్రధాన కారణం కేంద్ర ప్రభుత్వం సిఎంఆర్ రైస్‌ను కొనుగోలు చేయకపోవడమేనని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సకాలంలో సీఎంఆర్ రైస్‌ను కొనుగోలు చేసి ఉంటే ప్రస్తుతం ఈ పరిస్థితి ఏర్పడేదే కాదన్నారు.ధాన్యంలో నల్లమచ్చ, తాలు వంటి సమస్యల కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైస్ మిల్లర్లకు అండగా ఉంటుందని, అదే సమయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దని మిల్లర్లకు స్పష్టం చేశారు.తరుగు పేరుతో రైతులకు ఇబ్బందులు కల్పించవద్దని సూచించారు. రైతులు ధాన్యాన్ని మిల్లులకు తరలించే ప్రక్రియలో ఎలాంటి సమస్యలు ఎదురైనా స్థానిక నాయకులు అందుబాటులో ఉండి సమన్వయంతో వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులకు, నాయకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారి రాజా రాణి డిటి బాలమణి తాహసిల్దార్ దశరథ స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు మరియు మిల్లర్ల ప్రతినిధులు, పాల్గొన్నారు.

# తోగరుమామిడి కుంటలో కొత్త బోర్‌మోటార్ ఏర్పాటు

- **1వ వార్డు కౌన్సిలర్,మున్సిపల్ చైర్మన్ వడ్లూరి సరిత శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రారంభం**
- **నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన చైర్మన్**





విజేత,చొప్పదండి : చొప్పదండి మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు తోగరుమామిడి కుంటలో కొత్తగా సి ఆర్ ఐ 5హేచ్ పి వి 4 12 స్టేజ్ బోర్‌మోటార్‌ను ఏర్పాటు చేశారు. మున్సిపల్ చైర్మన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, తమ1వ వార్డు లో బోర్మ ోటార ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మ న్ వడ్లూరి సరిత శ్రీనివాస్ మాట్లాడుతూ తోగరుమామిడి కుంట పరిసర ప్రాంత ప్రజలు గత కొంతకాలంగా నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నారని, వారి సమస్యను దృష్టిలో ఉంచుకొని కొత్త బోర్‌మోటార్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.దీంతో స్థానిక ప్రజలకు నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. వార్డులో ప్రజలకు పెన్షనర్ల ఈ కేవైసీ దగ్గరుండి జరిపించారు. తగురు మామిడికుంట వెళ్లే రోడ్డులో ఉన్న బ్రిడ్జిని స్థానిక కౌన్సిలర్లతో ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. తమ వార్డు ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే తమ ధ్యేయమని,భవిష్యత్తులో కూడా ఇలాంటి అభివృద్ధి పనులు కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# అగ్నికి ఆహుతైన మామిడి తోట

విజేత, ఇల్లంతకుంట : మండలంలోని చిక్కుడువాని పల్లె గ్రామంలో ప్రమాదవశాత్తు శనివారం పెద్ద అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. చిక్కుడువాని పల్లె గ్రామ శివారులోని ఓ మామిడి తోట సమీపంలో ఉన్న విద్యుత్ హై టెన్షన్ వైర్లు ఒక్కదాని పై ఒకటి గాలి దుమారంతో తాకడంతో ఒక్కసారిగా పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. దీంతో ఆ మంటలు కాస్త పక్కనే ఉన్న మామిడి తోటలకు వ్యాప్తి చెందడంతో, కోతకు వచ్చిన మామిడికాయలు, మామిడి చెట్లు పూర్తిగా ఖాళీ బూడిద అయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ చింత మడక కళ్యాణ్, ఉపసర్పంచ్ చిక్కుడు సత్యం, గ్రామస్తులు వెంటనే మామిడి తోట వద్దకు చేరుకొని మంటలు ఆర్పారు. ఇప్పటికే చాలావరకు చెట్లు, మామిడికాయలు పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న పోలీస్ కానిస్టేబుల్ రాధారపు సురేష్, జిపిఓ రాజు, యూత్ సభ్యులు పూర్తిగా ట్యాంకర్ ను తీసుకొచ్చి మంటలు ఆర్పి అదుపులోకి తీసుకొచ్చారు. సుమారుగా నాలుగు టన్నుల మేర మామిడి పంట నష్ట పోయినట్టుగా రైతు, సర్పంచ్ మామిడి కళ్యాణ్ తెలిపారు.



# నిర్మల్ స్వప్న మల్టీస్పెషల్టి హాస్పిటల్ కు " జీ తెలుగు హెల్త్ కేర్ ఎక్స్ లెన్స్ " అవార్డు

విజేత, నిర్మల్ జిల్లా ప్రతినిధి : వైద్య రంగంలో అందిస్తున్న విశేష సేవలకు గాను నిర్మల్ పట్టణంలోని ప్రముఖ స్వప్న మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత, ప్రముఖ వైద్యులు డాక్టర్ స్వప్న శశికాంత్ ప్రతిష్టాత్మక అవార్డును అందుకున్నారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ రాడిసన్ బ్లూ హోటల్‌లో జీ తెలుగు న్యూస్ ఆధ్వర్యంలో శనివారం అత్యంత వైభవంగా నిర్వహించిన 'హెల్త్‌కేర్ ఎక్సలెన్స్ అవార్డ్స్-2026' వేడుకల్లో వారికి ఈ పురస్కారాన్ని అందజేశారు. నిర్మల్ జిల్లా పరిధిలో అత్యాధునిక వైద్య సేవలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చి, ఉత్తమ వైద్య ప్రమాణాలు పాటించినందుకు గాను ఈ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ ఘనమైన పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అతిథులుగా కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, సాంఘిక



సంక్షేమ శాఖ మంత్రి వడ్లూరి లక్ష్మణ్ విచ్చేశారు. జీ తెలుగు న్యూస్ చీఫ్ ఎడిటర్ ఎస్. భరత్ కుమార్ నేతృత్వంలో జరిగిన ఈ వేడుకలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రముఖ వైద్య నిపుణుల సమక్షంలో డాక్టర్ స్వప్న,డాక్టర్. శశికాంత్ లకు ఈ ఎక్సలెన్స్ అవార్డును అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వప్న,డాక్టర్ శశికాంత్ మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంత రోగులకు నాణ్యమైన వైద్య సేవలను అందించడమే ధ్యేయంగా తాము చేస్తున్న కృషికి ఈ అవార్డు దక్కడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ పురస్కారం తమపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో నిర్మల్ ప్రాంత ప్రజలకు




మరిన్ని మెరుగైన వైద్య సేవలను, అత్యాధునిక సౌకర్యాలను స్వప్న మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ద్వారా అందిస్తామని ఆమె పేర్కొన్నారు. డాక్టర్ స్వప్న శశికాంత్‌కు ప్రతిష్టాత్మక అవార్డు రావడం పట్ల నిర్మల్ జిల్లా వైద్య వర్గాలు, ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# యువత నైపుణ్యాలు పెంచుకుని ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవాలి ..! - అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు






విజేత, మామడ : ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో శనివారం, కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉద్యోగ సాధనపై ప్రత్యేక కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, రాష్ట్రంలో యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా జాబ్ మేళాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమలోని నైపుణ్యాలను పెంపొందించుకుని, లభించే ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పట్టణంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో ఉద్యోగాలకు ఎంపికైన 40 మంది అభ్యర్థులకు జిల్లా అదనపు కలెక్టర్ చేతుల మీదుగా నియామక ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. జాతీయ స్థాయి యువ దినోత్సవాల్లో పాల్గొన్న 'పాటె మా ప్రాణం' సంగీత అకాడమీ కళాకారులను, జిల్లా నుండి జాతీయ స్థాయి పోటీలకు ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. చిత్రలేఖనం, ఉపన్యాస పోటీల విజేతలకు, సాంస్కృతిక ప్రదర్శనల్లో ప్రతిభ చాటిన చిన్నారులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అధికారి శ్రీకాంత్ రెడ్డి, ఉపాధి కల్పన అధికారి విజయలక్ష్మి , పరిశ్రమల శాఖ ఏడీ నరసింహారెడ్డి, ఐటీఐ ప్రిన్సిపల్ కృష్ణమూర్తి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం సభ విజయవంతానికి నాయకులు కృషి చేయాలి

## - డిసిసి అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

విజేత అదిలాబాద్ ప్రతినిధి : జిల్లాలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను చారిత్రాత్మకంగా విజయవంతం చేయాలని డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం రెబ్బెన మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కిషన్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి సభకు మండలంలోని ప్రతి గ్రామం నుంచి పెద్ద ఎత్తున ప్రజలను తరలించేలా నాయకులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సభ విజయవంతం పార్టీ ప్రతిష్ఠకు సంబంధించిన అంశమని, అందరూ సమిష్టిగా పనిచేయాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలే ప్రధాన బలమని పేర్కొంటూ, గ్రామస్థాయిలో పార్టీ కార్యక్రమాలను మరింత చురుకుగా నిర్వహించాలని సూచించారు. నాయకులు పరస్పర



సహకారంతో ముందుకు సాగితే జిల్లాలో కాంగ్రెస్ మరింత బలపడుతుందని తెలిపారు.ఈ సమావేశంలో డీసీసీ ఉపాధ్యక్షుడు ప్రకాష్ రావు, అధికార ప్రతినిధి దుర్గం రవీందర్, జిల్లా కార్యదర్శులు దుర్గం దేవాజీ, చిరంజీవి గౌడ్, చెన్న సోమశేఖర్, ఐఎన్‌టీయూసీ నాయకులు, సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్, మహిళా విభాగం నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 36 రోజులుగా అంబలి పంపిణీ..

## - దాహార్తి తీర్చుతున్న సేవా కార్యక్రమం

విజేత అదిలాబాద్ ప్రతినిధి : మండే ఎండల్లో ప్రజలకు చల్లదనాన్ని అందిస్తూ రెబ్బెన మండల కేంద్రంలోని బస్ స్టాప్‌తో పాటు ఇందిరా నగర్ గ్రామంలో గత 36 రోజులుగా నిరంతరంగా అంబలి పంపిణీ కార్యక్రమం కొనసాగుతోంది. అమ్మవారి ఆశీస్సులతో దేవార వినోద్ స్వామి, వారి కుటుంబ సభ్యులు కలిసి ఈ సేవా కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ప్రతి రోజు ఉదయం నుంచే అంబలి తయారీ పనులు ప్రారంభించి, మధ్యాహ్న సమయానికి ప్రయాణికులు, కూలీలు, గ్రామస్తులు, ఆటో డ్రైవర్లు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ప్రేమతో పంపిణీ చేస్తున్నారు.తీవ్ర వేసవి కారణంగా ప్రజలు ఎండ తాపానికి ఇబ్బందులు పడుతున్న సమయంలో చల్లని అంబలి అందించడం ద్వారా దాహార్తిని తీర్చడమే కాకుండా శరీరానికి ఉపశమనం కలిగిస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు.



ముఖ్యంగా ఉపాధి పనులకు వెళ్లే కూలీలు, దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు ఈ అంబలి సేవతో ఎంతో ఉపకారం పొందుతున్నామని తెలిపారు.

విజేత
ఆదిలాబాద్
ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, కొమురంభీం ఆసిఫాబాద్

# వరి, మొక్కజొన్న ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ మరింత వేగవంతం చేయాలి

## - జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా.



విజేత, మామడ : జిల్లాలో వరి, మొక్కజొన్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో వరి, మొక్కజొన్న ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇప్పటివరకు కొనుగోలు చేసిన వరి, మొక్కజొన్న ధాన్యం వివరాలను సమీక్షించారు. ఎక్కడ కూడా రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ధాన్యం తరలింపునకు అనుగుణంగా లారీలను సమకూర్చుకోవాలన్నారు. తగినంత మంది హమాలీల ద్వారా తూకం, ధాన్యం లోడింగ్ ప్రక్రియ పూర్తి చేస్తూ ఉండాలన్నారు. ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నందున, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తగిన వసతులుఉండాలన్నారు. అధికారులంతా కొనుగోలు ప్రక్రియ పై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌర సరఫరాల అధికారులు రాజేందర్, సుధాకర్, డిఎం మార్క్ ఫెడ్ మహేష్, డిఆర్డిఓ విజయలక్ష్మి , హార్టికల్చర్ అధికారి రమణ, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# లారీలు రాక జొన్న రైతుల ఆందోళన తీవ్రం

- 8 రోజులైనా మార్కెట్‌కు రాని లారీలు.
- అకాల వర్షాలతో తడుస్తున్న జొన్న సంచులు.
- సహకార సంఘం ముట్టడించిన రైతులు.
- కనీసం 12 లారీలు ఏర్పాటు చేయాలని డిమాండ్.
- కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలంటూ విజ్ఞప్తి.
- వ్యవసాయ పనులు నిలిచిపోయాయని రైతుల ఆవేదన.
- జిల్లా కలెక్టర్ జోక్యం కోరిన రైతులు.
- మార్కెట్ యార్డులో పేరుకు పోయిన జొన్న సంచులు.






విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి : ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల కేంద్రంలోని జొన్నల మార్కెట్ సహకార సంఘంలో రైతుల ఆందోళన ఉద్రిక్తంగా మారింది. మండలంలోని పలు గ్రామాలకు చెందిన రైతులు తమ జొన్న పంటను మార్కెట్ యార్డుకు తీసుకువచ్చి కాటా చేయించుకుని ఎనిమిది రోజులకుపైగా గడిచినా ఇప్పటివరకు ఒక్క లారీ కూడా రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మార్కెట్ యార్డులో వేలాది జొన్న సంచులు పేరుకుపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా యార్డులో నిల్వ ఉంచిన జొన్న సంచులు తడిసి నష్టపోతున్నాయని రైతులు వాపోయారు. వర్షం వస్తే సంచులను కప్పేందుకు సరైన ఏర్పాట్లు లేకపోవడంతో పంట నాణ్యత దెబ్బతింటోందని తెలిపారు. పంటను అమ్మి అప్పులు తీర్చాలని భావించిన రైతులు లారీలు లేక కొనుగోలు ప్రక్రియ నిలిచిపోవడంతో ఆర్థికంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై ఆగ్రహించిన రైతులు బజార్ హత్నూర్ సహకార సంఘాన్ని ముట్టడి చేసి నిరసన చేపట్టారు. మార్కెట్ కార్యాలయం ఎదుట బైఠాయించి నినాదాలు చేస్తూ అధికారుల నిర్లక్ష్యంపై మండిపడ్డారు. అనంతరం మార్కెట్ సీఓ నారాయణకు వినతిపత్రం అందజేసి వెంటనే సమస్య పరిష్కరించాలని కోరారు. జిల్లా కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లి అత్యవసరంగా లారీలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం మార్కెట్ యార్డులో నిల్వ ఉన్న జొన్న సంచులను తరలించేందుకు కనీసం 12 లారీలను వెంటనే పంపించాలని రైతులు డిమాండ్ చేశారు. ప్రతిరోజూ మార్కెట్ చుట్టూ తిరుగుతూ వ్యవసాయ పనులు కూడా చేయలేకపోతున్నామని, కూలీల ఖర్చులు పెరుగుతున్నాయని తెలిపారు. అధికారులు తక్షణ చర్యలు తీసుకొని కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని రైతులు హెచ్చరించారు.

విజేత
నిజామాబాద్
నిజామాబాద్, కామారెడ్డి

# వారం రోజుల్లో 162 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు

- **16,00,000 జరిమానా విధించిన సంబంధిత కోర్టులు**
- **పోలీస్ కమిషనర్ సాయిచైతన్య వెల్లడి**




విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అన్ని లా అండ్ ఆర్డర్ , ట్రాఫిక్ పి.ఎస్ లలో గడిచిన వారం రోజుల్లో 162 మంది డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడగా వారిని నిజామాబాద్, బోధన్, అర్మూర్ కోర్టులలో వారిని హాజరుపర్చగా వారిలో ఇద్దరికి వారం రోజుల పాటు జైలు శిక్ష విధించగా, మిగిలిన వారికి 16,00,000 జరిమానా విధించినట్లు పోలీసు కమిషనర్ సాయిచైతన్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కమిషనరేట్ పరిధిలో చేసిన తనిఖీలలో అధిక మొత్తంలో మద్యం తాగి వాహనాలు నడిపి పోలీస్ వారికి పట్టుబడటం జరిగిందన్నారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్ , ఆర్మూర్ , బోధన్ డివిజన్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వాహనాల తనిఖీలు నిర్వహించారన్నారు. ఇందులో భాగముగా ఈ నెల 18 నుండి 23 వరకు వాహన తనిఖీలు నిర్వహించగా ఇందులో మొత్తం 162 కేసుల నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సీపీ వాహనదారులకు పలు సూచనలు చేశారు. ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపరాదని, వాహనాదారులు వాహనానికి సంబంధించినటువంటి పత్రములు సక్రమముగా తమ వద్ద ఉంచుకోవాలన్నారు. డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడిన వారి లైసెన్స్ 6 నెలల పాటు సస్పెండ్ చేయబడునని, మద్యం తాగి వాహనం నడిపి అనుకోని రోడ్ ప్రమాదం జరిగినట్లయితే ఇన్సూరెన్సు లభించదన్నారు. మైనర్లు తాగి వాహనం నడిపి పోలీస్ వారికి దొరికినట్లైతే మైనర్, వెహికల్ ఓనర్ పైన ఛార్జ్ షీట్ నమోదు చేయబడునని అలాగే జైలు శిక్ష విధించే అవకాశం కలదన్నారు. ఒక సారి కంటే ఎక్కువ సార్లు పట్టుబడినట్లయితే జైలు శిక్ష విధించబడునని, మోటర్ వెహికల్ యాక్ట్ 1989 (చట్టం సవరణ - 2019) అమలులో ఉన్నందున డ్రంక్ అండ్ డ్రైవ్ లో మొదటిసారి పట్టుబడినట్లయితే 10,000/- జరిమానా లేదా ఆరు నెలల జైలు శిక్ష లేదా జరిమానా తో పాటు జైలు శిక్ష విధించబడునన్నారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ లో రెండోసారి పట్టుబడినట్లయితే 15,000 జరిమానా లేదా జైలు శిక్ష లేదా జైలు శిక్షతో పాటు జరిమానా విధించబడునన్నారు.

# అర్బన్ అభివృద్ధికి నిధులు ఇవ్వండి

- **కాంగ్రెస్ లో పదవులే ముఖ్యం.. ప్రజా సమస్యలు కాదు..**
- **కేంద్రం నుంచి నిధులు నిండుగా వస్తున్నా . . రాష్ట్రం నుంచి సున్నా**
- **అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ**



విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ప్రభుత్వ పెద్దలు జిల్లాలో అనేక మంది ఉన్నా అర్బన్ కు నిధులు తేవడంలో విఫలమయ్యారని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడిచినా అర్బన్ కు ఒక్క రూపాయి నిధులు ఇవ్వలేదన్నారు. జిల్లాపై కక్షపూరితంగా వ్యవహరిస్తుందని ప్రజలను మభ్యపెడుతూ ముందుకు సాగుతుందన్నారు. వైఎస్ఆర్, డీఎస్ మాదిరిగా.. రేవంత్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్ జోడీ లక్కీ అంటున్నారు కానీ..కేవలం జేబులు నింపడానికి జోడీ కలిసిందన్నారు. ఖమ్మం, కరీంనగర్, వరంగల్ కు వోఆర్ఆర్ మంజూరు చేశారు కానీ నిజామాబాద్ పై చిన్నచూపు ఎందుకని ఎమ్మెల్యే ప్రశ్నించారు. మున్సిపల్ ఎన్నికలకు ముందు ఫిబ్రవరిలో స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి జిల్లాకు వచ్చి ఓఆర్ఆర్ తీసుకొస్తానంటూ ప్రకటించారని గుర్తు చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం కాంగ్రెస్ పిసిసి ప్రెసిడెంట్ జిల్లా వాసి, ఇద్దరు ప్రభుత్వ సలహాదారులు, చైర్మన్లు, రూరల్ ఎమ్మెల్యే కాంగ్రెస్ కు చెందిన వ్యక్తే అయినా నగరానికి రింగురోడ్డు తేలేకపోయారని విమర్శించారు. సీఎం వైయస్సార్ సమయంలోనే జిల్లాకు 52 కిలోమీటర్ల ఓఆర్ఆర్ ప్రణాళిక సిద్ధమైందన్నారు. ఏళ్లు గడుస్తున్న పూర్తి కావడం లేదు అన్నారు. కేవలం 11 కిలోమీటర్ల బైపాస్ రోడ్డును 12 ఏళ్లుగా పూర్తి చేయకుండా నత్తనడకన నడిపిస్తున్నారని విమర్శించారు. అలాగే ఖమ్మం, వరంగల్, కరీంనగర్ కు ఆయా అభివృద్ధి పనుల కోసం 5,620 కోట్లు నిధులు వచ్చాయన్నారు. రాష్ట్ర వాటాతో నిధులు సమకూరాయని కానీ నిజామాబాద్ కు మాత్రం విస్మరించారన్నారు. నిజామాబాద్ అర్బన్ లో 30 ఏళ్లుగా మాస్టర్ ప్లాన్ అటకెక్కిందని, స్టేడియం నిర్మిస్తామని హామీ ఇచ్చి విస్మరించారన్నారు. కళాభారతి, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ లు అసంపూర్తిగా మిగిలిపోయాయని చెప్పారు. కాంట్రాక్టర్లకు నిధులు చెల్లించకపోవడంతో నిలిచిపోయాయని తెలిపారు. కేంద్రం నుంచి నిధులు నిండుగా వస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఇవ్వడం లేదని ఆరోపించారు. ఇలాగే కొనసాగితే బిజెపి పోరాటం ఉదృతం చేస్తుందన్నారు. వచ్చే వారంలో సీఎంని కలుస్తానని, స్పందించకపోతే తమ సత్తా చాటుతామన్నారు. సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి స్రవంతి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు నాగోల్ల లక్ష్మీనారాయణ, పోతన్కర్ లక్ష్మీనారాయణ, బీజేపీ ఫ్లోర్ లీడర్ ప్రమోద్, కార్పొరేటర్లు న్యాలం సునీత రాజు, మఠం పవన్, చింతకాయల రాజేందర్, కల్పే చిరంజీవి, జగదీష్ కులకర్ణి, పసునూరి రాము మండల అధ్యక్షులు ఇప్పకాయల కిషోర్, భూపతి పాల్గొన్నారు.

# నేరాల నివారణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయి

## - బోధన్ లో 32 సీసీ కెమెరాలు ప్రారంభించిన సీపీ








విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నేరాల నివారణలో సీసీ కెమెరాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అన్నారు. శనివారం బోధన్ పోలీస్ స్టేషన్ కార్యాలయం లో మన ఊరు మన భద్రత మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా 32 సీసీ కెమెరాలను సీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రజల భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ఎంతో సంతోషమని, ఒక్క సీసీ కెమెరా అనేది 100 మంది పోలీసులతో సమానమని, సీసీ కెమెరాల ద్వారా పట్టణంలో జరిగే అనుమానాస్పద కార్యకలాపాలను సులభంగా గుర్తించి తక్షణ చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతో పోలీసింగ్‌ను మరింత సమర్థవంతంగా నిర్వహించవచ్చన్నారు. అలాగే ట్రాఫిక్ నియంత్రణలో కూడా ఈ కెమెరాలు పోలీసులకు సహాయపడతాయని వివరించారు. ప్రజలు తమ ప్రాంతాల్లో భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, పోలీస్ శాఖకు సహకరించాలని కమిషనర్ సూచించారు. పోలీస్ శాఖ చేపడుతున్న కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాలకు ప్రజలు ముందుకు వచ్చి భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్క వార్డు కౌన్సిలర్ 5 చొప్పున కెమెరా లు వారి వార్డు భద్రత కోసం పెట్టాలని చెప్పారు. ఇది వారి భాధ్యత గా తీసుకోవాలని, నగల దుకాణాల యజమానులు తప్పనిసరిగా సీసీ కెమెరాలు పెట్టుకోవాలని, బోధన్ టౌన్ లో 32 కెమెరాలు పెట్టి సహకరించిన కదం ప్రమోద్ ను సీపీ సన్మానించారు. ఈ సందర్భంగా బోధన్ పట్టణంలో డ్రగ్స్ నివారణ, సైబర్ క్రైమ్ పట్ల అవగాహన, రోడ్డు ప్రమాదాలను నివారణ కోసం వాల్ పెయింట్స్ వేస్తూ ప్రజలలో అవగాహన కల్పిస్తున్నటువంటి సమీర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు డి.సి.పి (అడ్మిన్) ఎన్.శుభం ప్రకాష్, బోధన్ ఏసిపి శ్రీనివాస్, బోధన్ ఎస్.హెచ్.ఓ వెంకట నారాయణ, రుద్రూర్ సి.ఐ కృష్ణ, రూరల్ ఎస్.ఐ మచ్చేందేర్, మనోజ్ కుమార్ ఎస్.ఐ బోధన్, మహేష్ ఎస్. ఐ ట్రాఫిక్, వైస్ చెర్మన్ ఇలియాస్, బంగారం దుకాణల ప్రెసిడెంట్ కథం ప్రమోద్, కౌన్సిలర్స్, ప్రజలు పాల్గొన్నారు.

# మార్కెట్ వాల్యూ అప్డేషన్ వేగవంతం చేయాలి

## - ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ లోకేష్ కుమార్





విజేత, నిజామాబాద్ ప్రతినిధి : హైదరాబాద్ నుండి చీఫ్ కమిషనర్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ లోకేష్ కుమార్ మరియు రెవెన్యూ శాఖ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మార్కెట్ వాల్యూ అప్డేషన్ పై శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా మార్కెట్ వాల్యూ అప్డేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. భూభారతి ఐజీఆర్ఎస్ పోర్టల్‌లో ఫామ్ 1, 2, 3, 4లకు సంబంధించిన అప్డేషన్ ప్రక్రియను వేగవంతంగా చేపట్టాలని సూచించారు. జీవో నెంబర్ 44 ప్రకారం జిల్లా స్థాయి నుండి మండల స్థాయి వరకు కమిటీలను ఏర్పాటు చేసి మార్కెట్ వాల్యూ సవరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. భూ లావాదేవీలు, రిజిస్ట్రేషన్ వ్యవస్థలో పారదర్శకత పెంపుతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఈ ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్. పాల్గొన్నారు.

# బాధితులకు 30 సెల్ ఫోన్ల అప్పగింత




విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నగరంలోని 3వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత కొన్ని రోజుల క్రితం పోగొట్టుకున్న ఫోన్ లను రికవరి చేసి బాధితులకు అప్పగించినట్లు ఎస్సై హరిబాబు తెలిపారు. సీపీ సాయిచైతన్య ఆదేశాల మేరకు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పొగొట్టుకున్న సెల్ ఫోన్లను పోలీస్ సిబ్బంది రికవరి చేసి శనివారం బాధితులకు అప్పగించారు.

# సాటాపూర్ పశువుల అంగడిని ఆకస్మికంగా తనిఖీ చేసిన సీపీ







విజేత, నిజామాబాద్ ప్రతినిధి : బక్రీద్ పండుగ నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా, శాంతి భద్రతలు పరిరక్షించేందుకు చేపడుతున్న ప్రత్యేక చర్యల్లో భాగంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సాటాపూర్ పశువుల సంత ను శనివారం ఆకస్మికంగా సందర్శించారు. పశువుల క్రయ విక్రయాలను సాటాపూర్ గ్రామ పంచాయతీ సిబ్బంది నీ అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా నగర పరిధిలో ఏర్పాటు చేసిన వెటర్నరీ డాక్టర్ల చెకింగ్ పాయింట్‌ను కూడా తనిఖీ చేశారు. వెటర్నరీ ఆఫీసర్ లు ఇస్తున్న సర్టిఫికేట్ ల గురించి అడిగితెలుసుకున్నారు. పశువుల వాహనాలు తనఖీ చేసి వాహనాలలో తరలిస్తున్న వాటిని కూడా చెక్ చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పశువుల రవాణా, విక్రయాలు, బలి కోసం తీసుకువస్తున్న జంతువులకు సంబంధించిన ఆరోగ్య ప్రమాణాలు సక్రమంగా పాటిస్తున్నారా అనే అంశాలపై సమగ్రంగా పరిశీలించారు. వెటర్నరీ అధికారులు ప్రతి జంతువుకు వైద్య పరీక్షలు నిర్వహించి , ఆరోగ్య ధృవపత్రాలు తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు. అలాగే అక్రమ రవాణా , అనారోగ్య పశువుల విక్రయాలు , నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెకింగ్ పాయింట్ల వద్ద పోలీసులు, వెటర్నరీ సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారుఅనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.ఈ సందర్భంగా బోధన్ ఏసీపి శ్రీనివాస్ , రెంజల్ ఎస్ఐ చంద్ర మోహన్ , జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రోహిత్ రెడ్డి, మండల వెటర్నరీ డాక్టర్ విఠల్, డా. ప్రమోద్, ఎడపల్లి డా నరేందర్, నవీపేట్ డా. సురేష్ పాల్గొన్నారు.

# వరి కొయ్యలు, మొక్కజొన్న సొప్ప కాల్చొద్దు

- పంట అవశేషాలు కాల్చడం వల్ల భూసారం తగ్గి ఆరోగ్యం దెబ్బతింటుంది
- ప్రత్యామ్నాయ పద్ధతులు పాటించాలని వ్యవసాయ శాఖ సూచన



విజేత,చొప్పదండి : పంట కోతల అనంతరం పొలాల్లో మిగిలిపోయే వరి కొయ్యలు, మొక్కజొన్న సొప్పలను నిప్పు పెట్టి కాల్చవద్దని వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు విజ్ఞప్తి చేస్తున్నారు.పంట అవశేషాలను కాల్చడం వల్ల తీవ్రమైన దుష్పరిణామాలు ఎదురవుతాయని హెచ్చరిస్తున్నారు.

కాల్చడం వల్ల నష్టాలు:

1. నేల సార శక్తి తగ్గుతుంది– భూమిలోని సూక్ష్మజీవులు నశించి సారవంతం దెబ్బతింటుంది.
2. గాలి కాలుష్యం పెరుగుతుంది – పొగ వల్ల వాతావరణం కలుషితమై ఊపిరితిత్తుల సమస్యలు వస్తాయి.
3. మన ఆరోగ్యం దెబ్బతింటుంది – వృద్ధులు, పిల్లలకు శ్వాసకోశ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది.
4. చట్టపరమైన చర్యలు తీసుకుంటారు – పంట వ్యర్థాలు కాల్చడం నేరం,జరిమానా విధిస్తారు.

ప్రత్యామ్నాయ మార్గాలు:

పంట అవశేషాలను కాల్చకుండా ఇలా ఉపయోగించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. యంత్రాలతో భూమిలో కలియదున్ని ఎరువుగా మార్చుకోవచ్చు. కంపోస్టుగామార్చి మంచి ఎరువుగా ఉపయోగించవచ్చు. బయోగ్యాస్‌గామార్చి శక్తిగా వాడుకోవచ్చు. మల్చింగ్‌గావాడి నేల తేమ కాపాడుకోవచ్చు. పుట్టగొడుగుల సాగుకు ఉపయోగించుకోవచ్చు.గ్రామాల్లో ప్రచారం ద్వారా ప్రతి ఇంటికీ తెలియజేయాలని, ప్రతి రైతు అవగాహన పెంచుకోవాలని,ప్రతి ఒక్కరూ కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వ్యవసాయ శాఖ కోరుతోంది. "మన గ్రామం – మన బాధ్యత, మన భవిష్యత్తు – మన చేతుల్లోనే" అనే నినాదంతో అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు.

# ఇతర రాష్ట్రాల కార్మికుల వివరాల నమోదు ప్రక్రియ





విజేత కరీంనగర్ : కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, భద్రతా చర్యలను మరింత పటిష్టం చేయడానికి ఇతర రాష్ట్రాల నుండి వచ్చి నివసిస్తూ వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల వివరాల నమోదు ప్రక్రియను కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రారంభించినట్లు కొత్తపల్లి ఇన్‌స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్ తెలిపారు.పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో నేపాల్, బీహార్, ఉత్తరప్రదేశ్ తదితర ప్రాంతాల నుండి వచ్చి స్థానికంగా నివసిస్తున్న కార్మికుల వ్యక్తిగత వివరాలు, నివాస చిరునామాలు, ఉపాధి వివరాలను సేకరించి ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా కొత్తపల్లి స్టేషన్ హౌస్ అధికారి ట్రైనీ ఐపిఎస్ సోహం సునిల్ మాట్లాడుతూ, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన స్పందన కోసం వలస కార్మికుల వివరాల నమోదు ప్రక్రియను చేపట్టినట్లు తెలిపారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యల్లో భాగంగానే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని కార్మికులకు అవగాహన కల్పిస్తూ వారి వివరాలను నమోదు చేశారు.

# గౌరవ వేతనం పెంపుకోసం వీవోఏ ల సమ్మెబాట

విజేత ఇల్లంతకుంట : మండలంలోని గ్రామ సంఘాల సహాయకులు (వీఓఏ)లు శుక్రవారం నుంచి నిరవధిక సమ్మె బాట పట్టారు. ఎంపీడీఓ కార్యాలయం ఎదుట బైఠాయించి తమ డిమాండ్ల సాధన కోసం ఆందోళన చేపట్టారు.కనీస వేతనం రూ.20 వేలు చెల్లించాలని, సెర్పు ఉద్యోగులుగా గుర్తించి హెచ్‌ఆర్ పాలసీ వర్తింపజేయాలని వీఓఏలు ప్రధానంగా డిమాండ్ చేస్తున్నారు. అర్హులైన వారికి సీసీలుగా పదోన్నతి, రూ.20 లక్షల సాధారణ, ఆరోగ్య బీమా, ట్యాబ్, నెట్ సౌకర్యం కల్పించాలని కోరుతు. 58 జీవోను సవరించి 58 ఏళ్లకు పదవీ విరమణ వయసు నిర్ణయించి రిటైర్మెంట్ ప్రయోజనాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.పదేళ్లుగా క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నా మాకు కనీస వేతనం లేదు. ఉద్యోగ భద్రత లేదు.ప్రస్తుతం తగిన గౌరవ వేతనం లేకపోవడం విడుల నిర్వాహణకు అవసరమైన ట్యాబ్ వంటి సౌకర్యాలు అందకపోవడం ఉద్యోగ భద్రత లేకపోవడం వంటి డిమాండ్లు నెరవేరే వరకు నిరవధిక సమ్మె విరమించేది లేదు" అని వీఓఏలు స్పష్టం చేశారు.ఈ ఆందోళనలో గొడుగు బాలలక్ష్మి అధ్యక్షురాలు బంగారు అంజలి, కార్యదర్శి మహంకాళి ఉమారాణి, కోశాధికారి సహా మండలంలోని వీఓఏలు పాల్గొన్నారు.



# సమ సమాజ స్థాపనకు కృషి చేసిన వీరబ్రహ్మేంద్ర స్వామి





విజేత, చిగురుమామిడి : చిగురుమామిడి మండల కేంద్రం లో శ్రీ నాగ రాజేశ్వరస్వామి ఆలయం వద్ద గత రెండు రోజులుగా ప్రదర్శిస్తున్న కాలజ్ఞానకర్త, తత్వవేత్త, సమ సమాజ స్థాపకుడు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జీవిత చరిత్ర నాటక ప్రదర్శన రెండవ రోజు నాటక ప్రదర్శనకు ముఖ్య అతిథులుగా హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి తెలంగాణ రంగస్థల సాంస్కృతిక కళాకారుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వంగ సుధాకర్ హాజరై నాటక ప్రదర్శనను ప్రారంభించారు వారు మాట్లాడుతూ వీరబ్రహ్మేంద్రస్వామి 400 సంవత్సరాల క్రితమే సమసమాజ స్థాపనకై పాటుపడ్డాడు అంటరానితన నిర్మూలనకై సంపత్తి భోజనాలు పెట్టించాడు జరుగుతున్నది జరగబోయేది కూడా ముందే ఊహించి కాలజ్ఞాన తత్వాలు ద్వారా వెల్లడించడమే కాకుండా మానవునికి అవసరమైన తత్వ జ్ఞానాన్ని బోధించాడు అన్నారు అలాంటి గొప్ప జగద్గురు జీవిత చరిత్రను చిగురుమామిడిలో ప్రదర్శించడం చాలా సంతోషమన్నారు ఈ కార్యక్రమంలోకళాకారుల మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్, శ్రీనివాసరెడ్డి,వేణు, పొలవైన సంపత్, కుతాడి కొమురయ్య,నిలిగొండ సది ,చందబోయిన పరశురాములు,కిషన్, కుమారస్వామి,ఏ శ్రీనివాస్,రమేష్ ,ఎం శ్రీనివాస్ ,వెంకటాద్రి సత్తయ్య,సంపత్, బాలయ్య, పోచయ్య, కనకారెడ్డి, రవీందర్ రెడ్డి, రాములు,బాలయ్య తోపాటు మండలంలోని పలు గ్రామాల కళాకారులు పరిసర గ్రామాల ప్రజలు హాజరై విక్షించారు

# కౌమార బాలికల ఆరోగ్య శిబిరం ప్రారంభం



విజేత, కరీంనగర్ : పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో కరీంనగర్ తీగలగుట్టపల్లి బస్తీ దావఖానాలో కౌమార బాలికల ఆరోగ్య శిబిరాన్ని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ప్రారంభించారు 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో కిశోర బాలికలకు రక్తహీనత ఎనిమియా వంటి పలు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఇంజక్షన్లు అందజేశారు బాలికల ఆరోగ్యం విద్యపై దృష్టి పెట్టడం సమాజాభివృద్ధికి అవసరం అని కౌమార దశలో సరైన పోషకాహారం వైద్య సేవలు అందితే భవిష్యత్తు తరాలు ఆరోగ్యంగా ఉంటాయని మేయర్ తెలిపారు

# రెమ్యునరేషన్ చెల్లించాలని లెక్చరర్ల నిరసన




విజేత, కరీంనగర్ : కరీంనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలల కాంట్రాక్ట్ లెక్చరర్లు తమ పెండింగ్ రెమ్యూనరేషన్ వెంటనే చెల్లించాలని కోరుతూ నిరసన తెలిపారు కరీంనగర్లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల వద్ద ప్ల కార్డులు ప్రదర్శించి ఆందోళన చేశారు గత కొన్ని నెలలుగా ఇంటర్ పరీక్షల మూల్యాంకనం స్పాట్ వాల్యుయేషన్ ఇన్విజిలేషన్ డ్యూటీలకు సంబంధించిన రెమ్యూనరేషన్ చెల్లించకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని లెక్చరర్లు ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని వీధులు సక్రమంగా నిర్వహించిన నెలల తరబడి చెల్లింపులు జరగలేదని తెలిపారు

# రేకుర్తిలో ప్రభుత్వ భూములు అన్యక్రాంతం

- పట్టించుకొని రెవెన్యూ అధికారులు
- జిల్లా కలెక్టర్ చొరవ చూపాలని విజ్ఞప్తి

విజేత కరీంనగర్ : కరీంనగర్ రేకుర్తి లోని సర్వే నెంబర్ 116, 55 ప్రభుత్వ భూములలో కొత్తపల్లి తహాశీల్దార్ రెవెన్యూ డివిజన్ అధికారి కొంత మందితో కలిసి ప్రభుత్వ భూములను ఖబ్జా కోరులు అప్పనంగా కాజేస్తున్నా సంబధిత ఆర్డీఓ ఎంఆర్ఓ లు ఆదేమి పట్టనట్టు వ్యవహరిస్తున్నారని రేకుర్తి గ్రామ మాజీ సర్పంచ్ ఓ. రాజయ్య జిల్లా కలెక్టర్ కు సమర్పించిన వినతిపత్రంలో కొరారు.కరీంనగర్ రేకుర్తి లోని సర్వే నెంబర్ లోని 116–ఎ.3–27 గుంటలు అలాగే 55 సర్వేనంబర్ లోని ఎ.10 ఎకరాల ప్రభుత్వ భూములను కొంత మంది ఆక్రమార్కులు కబ్జాచేసి సొమ్ము చేసుకుంటున్నా సంబధిత ఆర్డీఓ, ఎంఆర్ఓ లుఅస్సలు పట్టించుకొవడం లేదని ఆయన ఆవేద వ్యక్తం చేశారు.ప్రభుత్వ భూములనుకాపాడవలసిన అధికారులు ప్రస్తుత తహాశీల్దార్ వెంకటలక్ష్మి రెవెన్యూ డివిజన్ అధికారులు ఆక్రమార్కులకు కొమ్ము కాస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ఆయన ఆరోపించారు. దీనిపై మళ్ళీ ఫిర్యాదు చేసినప్పటికి తహాశీల్దార్ ఆర్.డి.ఓ. పట్టించుకోవడం లేదుని, అలాగే ప్రభుత్వ భూమిలో వెలసినఅక్రమనిర్మాణాలను తొలగించడం లేదని ఆయన ఆరోపించారు. అవినితి అధికారుల వలన రేకుర్తిలోని కొట్ల రూపాయల విలువైనా ప్రభుత్వ భూములు ఖబ్జాకు గురి అవుతున్నా ఎవరు పట్టించుకోకపొవడం బాదాకరమన్నారు.ప్రభుత్వ భూములను కాపడటంలో బాధ్రత వహించాల్సిన తహాశీల్దార్ ఆర్.డి. ఓ లు అవినీతి దొరణితో వ్యవహరించడం వలన అనేక భూములు అక్రమార్కులపాలవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్ని ఆస్తులు సంపాదించించారో, వారి బంధువులు, బినామీ ఆస్తుల పేరు మీద కూడా విచారణ జరిపి బాద్యులపై కటినన చర్యలు తీసుకోవాలని కొరారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందదించి ప్రభుత్వభూములలో అక్రమగా వెలసిన అక్రమ నిర్మాణాలు తొలగించాలని రేకుర్తిలోని ప్రభుత్వభూములు ఖబ్జాకు గురికాకుండా చూడాలని కోరారు.



## ఎలవానెల్లూరు గ్రామంలో కొలువైన శ్రీలక్ష్మి నరసింహ స్వామివారికి ప్రత్యేక పూజలు



విజేత,రామసముద్రం : మండలంలోని ఎలావానెల్లూరు గ్రామంలో కొలువై న శ్రీలక్షి నరసింహ స్వామివారికి ప్రత్యేక పూజలు ,ఆలయ ప్రాంగణాన్ని పచ్చని తోరణాలు కట్టి అలంకరణ చేశారు,ఆలయ ప్రధాన అర్చకులు కులశేఖర్ బటర్ శనివారం ఉదయం స్వామివారి ఆలయాన్ని శుద్ధి చేసి మూల విగ్రహానికి గంధం, పన్నీరు జలంతో వేద మంత్రాలతో అభిషేకాలు, అర్చనలు నిర్వహించి పలు రకాల పుష్పాలతో స్వామి వారిని అలంకరణ చేసి స్వామి వారికి మంగళహారతులు పట్టి స్వామివారిని భక్తులకు దర్శనం కల్పించి తీర్థప్రసాధాలు అందజేశారు.

## నూతన వధూవరులు ఆశీర్వదించిన శాసనమండలి సభ్యుడు మర్రి రాజశేఖర్



విజేత ,చిలకలూరిపేట : లకలూరిపేట పట్టణములోని సాంబశివ నగర్ వాస్తవ్యులు శానం రామాంజనేయులు కుమారుని వివాహం పట్టణంలోని సీయోను ప్రార్థన మందిరం నందు జరుగుచుండగా ఆ వేడుకకు హాజరై నూతన వధూవరులు ప్రసన్న కుమార్ – దివ్య లను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ – లలితమ్మ .ఈ కార్యక్రమంలో వారితో గేరా సురేంద్రనాథ్ , గేరా రవీంద్రనాథ్ పుల్లగూర ఆనంద్ తదితరులున్నారు.

## పేద ప్రజల ఆపన్న హస్తం జంగాల తాతాజీ...



విజేత, భీమవరం : పశ్చిమగోదావరి జిల్లా భీమవరం మండలం గొల్లవానితిప్ప గ్రామంలో జనసేన నాయకుడు జంగాల తాతాజీ గారు కుల మత వర్గ రాజకీయ భేదాలు లేకుండా అన్ని వర్గాల ప్రజలకు తనదైన శైలిలో నిరంతరం సేవ చేస్తున్నారని గ్రామ ప్రజలు వారి సేవలపట్ల హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో అనుకోని తరుణంలో ఎవరైనా చనిపోతే ఆ కుటుంబానికి నిత్యవసర సరుకులు ఏర్పాటు చేసి ఆపద్బాంధవుడిలా ఆదుకుంటున్నారని తెలిపారు. అలాగే ఈ వేసవికాలంలో మంచినీటి సదుపాయం కోసం ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి తన సొంత నిధులతో వాటర్ ట్యాంకులతో నీటిని అందించి అండగా నిలుస్తున్నారని ప్రజలు వారి సేవలకు కృతజ్ఞతలు తెలిపారని ఇలాంటి ప్రజా సేవకుడు రానున్న రోజుల్లో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని భగవంతుని కోరుకుంటున్నట్లు గ్రామ ప్రజలు తెలిపారు

## వై.సి.పి.పాలనలో మోసపోయాం

**- అప్పారావుపేట బాధితుల ఆవేదన**
**- న్యాయం చేస్తా:ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్**



విజేత (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: ఇల్లులేని ప్రతి పేద కుటుంబా నికి సొంత ఇల్లు సమాకుర్చట మే కూటమి ప్రభుత్వ లక్ష్యమ ని శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. వైసిపి హయాంలో మోసపోయిన బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. తాడేపల్లిగూడెం మండలం అప్పారావుపేటకి చెందిన సుమారు 40 మంది లబ్ధిదారులు శనివారం జనసేన కార్యాలయంలోఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం ఇచ్చారు. గత వైసిపి హయాంలో ఇళ్ల స్థలాల పట్టాలు మంజూరు చేశారని, కానీ అవి ఎక్కడ ఉన్నాయో తెలియటం లేదని వారు వాపోయారు.ఈ విషయంలో తమను వైసిపి నేతలు మోసం చేశారని బాధితులు ఆరోపించారు. ఈ విషయాన్ని అప్పారావుపేట జనసేన నాయకుల సహకారంతో శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లామని, తమకు న్యాయం చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని బాధితులు తెలిపారు.

# దళితులను వంచన చేసిన సైకో జగన్

- **జగన్ పాలనలో దళితులపై అనేక దౌర్జన్యాలు, హింసాత్మక ఘటనలు**
- **దళిత సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది**
- **భీమవరం టిడిపి కార్యాలయంలో ఎస్సి సెల్ సమావేశం**




విజేత, భీమవరం : సైకో జగన్ ఐదేళ్ల పాలనలో దళితులను అత్యంత కిరాతకంగా హింసించి, నయవంచనకు గురి చేశారని టిడిపి పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు మద్దుల రాము, చెల్లబోయిన గోవింద్ అన్నారు. టిడిపి నియోజకవర్గ ఇన్ ఛార్జ్ తోట సీతారామలక్ష్మి ఆదేశాల మేరకు పట్టణ టిడిపి కార్యాలయంలో ఎస్సి సెల్ పట్టణ అధ్యక్షులు యాళ్ల వెంకటేశ్వరరావు అధ్యక్షతన శనివారం ఎస్సి సెల్ సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా డా బిఆర్ అంబేద్కర్, ఎన్టీఆర్ చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళిలర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ పాలనలో దళితులపై అనేక దౌర్జన్యాలు, హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయని, వైసీపీ రాజకీయ కుట్రల్లో పావులు కావద్దని దళిత సమాజానికి సూచించారు. టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎద్దు ఏసుపాదం, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్ష, కార్యదర్శులు యళ్ల వెంకటేశ్వరరావు, అనపర్తి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ దళితుల అభివృద్ధి, సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం నిబద్ధతో పని చేస్తోందన్నారు. దళితులపై దాడులు, హత్యలు చేసిన ఘనత గత వైసీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నామినేట్ పదవులు కేటాయించారన్నారు. నియోజక వర్గంలో ఎటువంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకుని వస్తే ప్రతి శుక్రవారం జరిగే గ్రీవెన్స్ డేలో ఇన్ ఛార్జ్ కు తెలియజేసి సమస్యలను పరిష్కారమవుతాయన్నారు. కార్యక్రమంలో ఎస్సి సెల్ నియోజకవర్గ కన్వీనర్ మాత సురేష్ బాబు, లీగల్ ఎడ్వాజర్ టి ప్రశాంత్, బాతు నరేష్, జామి అబ్రహం, గంట మావుళ్లు, చెరుకు తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ క్లీన్ స్వీప్ ప్రజల దినచర్యగా మారాలి - ప్రత్తిపాటి

- **క్లీన్ స్వీప్ లో భాగంగా చీపురు పట్టి రోడ్డు శుభ్రం చేసిన ప్రత్తిపాటి**
- **తాటిముంజలమ్మే చిన్నారులతో మాట్లాడి, ముంజలు కొని రుచిచూసిన ఎమ్మెల్యే.**





విజేత చిలకలూరిపేట : ప్రజల భాగస్వామ్యం, వారి బాధ్యతాయుత పని తీరుతోనే ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతం అవుతాయని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అభిప్రాయపడ్డారు. శనివారం ఆయన చిలకలూరిపేటలో ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో పాల్గొన్నారు. స్వయంగా చీపురు పట్టిన ప్రత్తిపాటి.. స్థానిక నాయకులతో కలిసి రోడ్డు శుభ్రం చేశారు. అనంతరం ఒక కూడలిలో తాటిముంజలు అమ్ముతున్న చిన్నారులతో మాట్లాడి, ఎక్కడి నుంచి వచ్చారు. తాటికాయలు ఎక్కడ తెచ్చారు.. అన్నీ అమ్మితే ఎంత లాభం వస్తుందని వారిని ప్రశ్నించగా, పిల్లలు ఉత్సాహంగా ప్రత్తిపాటికి సమాధానమిచ్చారు. అనంతరం వారి వద్ద ముంజలు కొనుగోలు చేసి రుచిచూసిన ప్రత్తిపాటి బాగున్నాయని వారినీ మెచ్చుకున్నారు.

**ప్రభుత్వ కార్యక్రమాల్ని ప్రజలు తమ సొంతపనులుగా భావించాలి**

అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆపరేషన్ క్లీన్ స్వీప్ అయినా.. స్వచ్ఛాంధ్ర–స్వర్ణాంధ్ర అయినా ప్రజల భాగస్వామ్యంతోనే విజయవంతం అవుతాయన్నారు. ప్రభుత్వం వీధులు, పట్టణాలు, గ్రామాల శుభ్రతను ఒక ప్రాజెక్టులా నిర్వహిస్తోందని, అలాంటప్పుడు ప్రజలు ఇష్టానసారం వ్యవహరిస్తే ఉపయోగం ఏముంటుందని ప్రత్తిపాటి ప్రశ్నించారు. ప్రజల సొమ్ముతో ప్రభుత్వం ఒక మంచి ఆశయంతో చేపట్టే ప్రతి కార్యక్రమం విజయవంతం కావాలంటే, దానిని ప్రజలు తమ సొంత పనిగా భావించాలన్నారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ ప్రజల దినచర్యలో భాగం కావాలన్న ప్రత్తిపాటి.. పరిశుభ్రమైన గ్రామాలు, పట్టణాలే సుస్థిర అభివృద్ధికి అసలైన ప్రామాణికాలుగా నిలుస్తాయన్నారు. హరితాంధ్ర, స్వచ్ఛాంధ్ర అనేవి కేవలం నినాదాలు కావని, ప్రజల జీవన ప్రమాణాలు పెంచే గొప్ప కార్యక్రమాలని ప్రత్తిపాటి తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన వ్యర్థాల నిర్వహణ, రీసైక్లింగ్, హరితాంధ్ర కార్యక్రమాలతో యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. కార్యక్రమం లో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు మస్తాన్ వలి, బేరింగ్ మౌలాలి, తుపాకుల అప్పారావు , మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సెప్టిక్ వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వదిలితే ఉపేక్షించేది లేదు

- **సెప్టిక్ వాహనాల రిజిస్ట్రేషన్, మ్యాపింగ్ చేసి పర్యవేక్షణకు ఆదేశాలు**
- **మంజూరైన ఎస్టీపీలు, ఎఫ్ఎస్టీపీలు కోసం భూసేకరణ వేగవంతం చేయాలి**
- **ప్రజారోగ్యానికి ముప్పు కలిగించే అంశాలపై అధికారుల నిర్లక్ష్యాన్ని సహించేది లేదు**
- **జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



విజేత,భీమవరం : హైదరాబాద్‌లో శిక్షణలో ఉన్న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి గురువారం ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ప్రజారోగ్య ఇంజినీరింగ్ అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇంచార్జ్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డితో కలిసి నిర్వహించిన ఈ సమీక్షలో ఎస్టీపీలు, ఎఫ్ఎస్టీపీలు కోసం భూసేకరణ, గ్రంథాలయ పన్ను వసూళ్లు, పట్టణ పారిశుద్ధ్యం, అన్నా క్యాంటీన్ల నిర్వహణ, ఐవీఆర్ఎస్ ప్రజాభిప్రాయ స్పందన, ఆపరేషన్ క్లీన్ స్వీప్ తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణ విషయంలో అధికారులు అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. సెప్టిక్ ట్యాంకర్ల ద్వారా సేకరించిన మలవిసర్జనలను ఎక్కడపడితే అక్కడ పారబోస్తున్న ఘటనలను తీవ్రంగా పరిగణిస్తున్నామని పేర్కొన్నారు. ఇటువంటి చర్యలు ప్రజారోగ్యానికి ముప్పుగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లాలోని అన్ని సెప్టిక్ ట్యాంకర్ వాహనాలను తక్షణం రిజిస్టర్ చేయించి, వాటి మ్యాపింగ్ పూర్తి చేసి నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే మంజూరైన ఎస్టీపీలు, ఎఫ్ఎస్టీపీలు కోసం భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. నరసాపురంలో ఏర్పాటు చేసిన ఎఫ్ఎస్టీపీని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు.ట్యాంకర్ల ద్వారా సేకరించిన మలవిసర్జనలను అనుమతిలేని ప్రదేశాల్లో పారబోస్తే సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పట్టణాల్లో పారిశుద్ధ్య నిర్వహణను మరింత బలోపేతం చేయాలని సూచించారు.పాలకొల్లు, తణుకు, భీమవరం పట్టణాల్లో తడి, పొడి చెత్తను వేరు చేసి కంపోస్టు తయారీకి అనువైన చెత్త శుద్ధి ప్లాంట్లను అందుబాటులో ఉన్న స్థలాల్లో తక్షణమే ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. శుద్ధి అనంతరం మిగిలే కఠిన వ్యర్థాల నిర్వహణ కోసం ల్యాండ్‌ఫిల్ లైనింగ్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రంథాలయ పన్ను వసూళ్లలో మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. వసూలైన మొత్తాల వివరాలను ఎప్పటికప్పుడు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శికి అందజేయాలని ఆదేశించారు.అన్నా క్యాంటీన్ల పనితీరుపై కూడా కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. కొన్ని క్యాంటీన్లు ఐవీఆర్ఎస్ ప్రజాభిప్రాయ సర్వేలో తక్కువ ర్యాంకులు సాధించడానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్యాంటీన్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, మొక్కలతో ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. ఆహార పదార్థాల నాణ్యతను నిరంతరం పరిశీలిస్తూ, ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని ఆదేశించారు. ప్రజాభిప్రాయ సర్వేలో మెరుగైన ర్యాంకులు సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.పట్టణ పారిశుద్ధ్య ర్యాంకింగ్స్‌లో జిల్లా 12వ స్థానానికి పడిపోవడంపై కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. దుకాణాల ముందు చెత్త కనిపించినా, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తున్నా సంబంధిత వారిపై జరిమానాలు విధించాలని ఆదేశించారు. “చెత్త వేస్తూ ఉంటే శుభ్రం చేస్తూనే ఉంటారా? సమస్యను మూలంలోనే అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలి” అని అధికారులను హెచ్చరించారు.ఈ జూమ్ కాన్ఫరెన్స్‌లో ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ప్రజారోగ్య ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

Printed , published and owned by Dr.B.ANIL KUMAR ,@ 407 tharnaka, Hyderabad, Telangana state.Published at DAIWIK PUBLICATIONS Pvt.Ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , warangal dist.telangana state , Editor Dr.B.ANILKUMAR ,RNI TELTEL/2021/81079,cell : 7702866885 , vijethatelugudaily@gmail.com.

# కొండవీడు ఘాట్ రోడ్, జాతీయ రహదారితో అనుసంధానంతో కోటకు పూర్వ వైభవం : ప్రత్తిపాటి

- ఘాట్ రోడ్డు నిర్మాణ ప్రతిపాదనలు కేంద్ర మంత్రి గడ్కరీకి అందచేశాం.
- కేంద్రం నుంచి అనుమతులు, నిధులు వచ్చిన వెంటనే రోడ్డు పనులు ప్రారంభం.
- శారీరక వ్యాయామంతో ప్రశాంతమైన, మెరుగైన ఆరోగ్యం.
- సొలసలో రూ.4 లక్షలతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్ ప్రారంభించిన ప్రత్తిపాటి.





విజేత, కొండవీడు : శారీరక వ్యాయామం, మానసిక ప్రశాంతతతో మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చని, మందుల వాడకం.. వైద్యసేవలతో పనిలేకుండానే ఎల్లప్పుడూ ఉల్లాసంగా, ఉత్సాహంగా జీవించవచ్చని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. శనివారం యడ్లపాడు మండలం సొలస గ్రామంలోని చెరువు కట్టపై రోటరీ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట వారి ఆధ్వర్యంలో రూ.4 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్ ను స్థానిక నాయకులతో కలిసి ప్రత్తిపాటి లాంఛనంగా ప్రారంభించారు. రోటరీ క్లబ్ సభ్యులు, స్థానికులతో కలిసి కాసేపు జిమ్ లో వ్యాయామం చేసిన అనంరతం ఆయన మాట్లాడారు. కొండవీడు ఘాట్ రోడ్డును జాతీయ రహదారికి అనుసంధానిస్తూ త్వరలోనే నూతన రోడ్డు మార్గం ఏర్పడనుందని ప్రత్తిపాటి చెప్పారు. కొత్త రహదారి నిర్మాణ వివరాలు, అంచనా వ్యయం సమాచారాన్ని ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, తాను కేంద్ర మంత్రి గడ్కరీకి అందచేశామన్నారు. కేంద్రం నుంచి నిధులు, పరిపాలనా అనుమతి లభిస్తే, ముఖ్యమంత్రి ఎప్పటినుంచో నిర్మించాలనకుంటున్న చౌడవరం టన్నెల్ నిర్మాణం కూడా పూర్తవుతుందన్నారు. జాతీయ రహదారి నుంచి నేరుగా రోడ్డు అందుబాటులోకి వస్తే, కొండవీడు కోటకు పూర్వ వైభవం లభిస్తుందన్నారు. గతంలో యడ్లపాడు మండలంలో ఎక్కడా చూసినా రోడ్లు అధ్వాన్నంగా ఉండేవని, కూటమి ప్రభుత్వం వచ్చాకే అన్నిరోడ్లను అద్దాల్లా తీర్చిదిద్దామన్నారు. రోటరీ క్లబ్ నిర్వాహకులతో పాటు.. గ్రామ నాయకులు వీరారెడ్డి తదితరుల కృషి వల్లే సొలస గ్రామస్తులకు మంచి వ్యాయామశాల అందుబాటులోకి వచ్చిందన్నారు. సీఎస్సార్ నిధులతో ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్ ను కులమతాలు, పార్టీలకు అతీతంగా అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. 27, 28 తేదీల్లో వర్చువల్ గా నిర్వహించే మహానాడుని అన్ని గ్రామాల ప్రజలు విజయవంతం చేయాలని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు.కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, రోటరీ క్లబ్ గవర్నర్ డా. ఎస్.వి. రామ్ ప్రసాద్, రోటరీ సభ్యులు వాసిరెడ్డి బాలకోటి రెడ్డి, ఉప్పుటూరి ప్రసాద్, బోడె రామ సుబ్బారావు, చిలుకూరి శ్రీనివాసరావు, కళ్యాణ్, అడుసుమల్లి మోహన్ రావు, సాంబశివరావు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సముద్ర జీవుల వైవిధ్య పరిరక్షణ అందరి బాధ్యత..

- తాబేలను ప్రేమిద్దాం - సంరక్షిద్దాం
- వన్యప్రాణి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత
- నరసాపురం శాసన సభ్యులు మరియు ప్రభత్వ విప్ బొమ్మిడి నాయకర్
- జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి..





విజేత, మొగల్తూరు : తాబెళ్ళ సంరక్షణ పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి వుండాలని శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ అన్నారు.ప్రపంచ తాబెళ్ళ దినోత్సవం పుష్కరించు కొని శనివారం పేరుపాలెం బీచ్ లో అటవీ శాఖ సంరక్షించిన 55 ఆలివ్ రెడ్లీ తాబేలు పిల్లలను సముద్రంలోనికి వదిలే కార్యక్రమంలో నరసాపురం శాసన సభ్యులు మరియు ప్రభత్వ విప్ బొమ్మిడి నాయకర్, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.స్థానిక శాసన సభ్యులు మరియు ప్రభత్వ విప్ బొమ్మిడి నాయకర్, జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, నర్సాపురం ఆర్డీవో దాసిరాజు, జిల్లా అటవీ శాఖ అధికారి డి.ఆశా కిరణ్, తహసీల్దార్ కె.రాజ్ కిషోర్ లు సామూహికంగా 55 ఆలివ్ రెడ్లీ తాబేలు పిల్లలనుపేరుపాలెం బీచ్ వద్ద సముద్రంలోనికి వదిలారు. వదిలిన తాబేళ్లు పిల్లలు సముద్రపు అలల వెంబడి సముద్రంలోకి సురక్షితంగా చేరుకున్నాయి.ప్రపంచ తాబేళ్ల దినోత్సవం లో భాగంగా "తాబెళ్లను ప్రేమిదాం" అనే అంశం పై నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ ఆలివ్ రెడ్లీ తాబేళ్లు చాలా అరుదుగా కనిపించే జాతులలో ఒకటని అన్నారు. ఇటువంటి అరుదైన జాతులను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడు మీద ఉందని అన్నారు. సముద్ర తాబేళ్లను మరియు వాటి ఆవాసాలు అంతరించిపోకుండా కాపాడటానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో వన్య ప్రాణి సంరక్షణ కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అంతరించిపోతున్న మత్స్య సంపదను పెంపొందించాలని అందుకు అనుగుణంగా ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. కె.పి పాలెం, పేరుపాలెం బీచ్ లను అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. బీచ్ లను అభివృద్ధి చేసి సుందరీకరంగా తీర్చిదిద్ది నరసాపురంను టూరిజం హబ్ గా ఏర్పాటు చేయడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. టూరిజం అభివృద్ధి వలన గ్రామాలు అభివృద్ధి చెంది, ప్రజల తలసరి ఆదాయం పెరుగుతుందని అన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు పెరిగి నిరుద్యోగ సమస్య నివారించవచ్చని అన్నారు.జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అరుదుగా కనిపించే ఆలివ్ రెడ్లీ తాబేళ్ళు సంతతిని జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే కాక, ప్రజలపై కూడా ఉందని అన్నారు. బియ్యపుతిప్ప నుంచి మోళ్ళపర్రు వరకు 18 కిలోమీటర్లు మేర తీరప్రాంతం వెంబడి 78 తాబెళ్ళు సముద్ర తీర ప్రాంతాలకు వచ్చి 8,620 గుడ్లు పెట్టాయని, వాటిలో కంపాస్ స్కీం క్రింద ఆలీవ్ రిడ్లీ డటిల్ కన్వర్జేషన్ స్కీం క్రింద పేరుపాలెం పెదమైనవారిలంక ప్రాంతాలలో తాబేళ్ల గుడ్ల సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి వాటిని పొదిగించి నేటి వరకు 5,164 తాబేళ్ల పిల్లలను సముద్రంలోనికి వదలడం జరిగిందని అన్నారు. ఇటువంటి అరుదైన జాతి ఒరిస్సా ప్రాంతంలోని ఎక్కువగా కనిపిస్తాయని, ప్రస్తుతం మన ఆంధ్రప్రదేశ్లో కూడా ఇటువంటి సంపద ఉండటం అదృష్టంగా భావించాలని అన్నారు. గుడ్లను సంరక్షించి సముద్రాలలో విడిచి పెట్టడం వలన 60 శాతం వరకు వీటి సంతత వృద్ధి చెందిందని అన్నారు. సముద్ర, మత్స్య సంపదను సంరక్షించుకోవడం వలన జాతీయ సంపదను పర్యవేక్షించుకున్న వారం అవుతామని అన్నారు. కళాశాల, పాఠశాల విద్యార్థులు, నెస్ట్ స్వచ్ఛంద సంస్థ వారి సహకారంతో బీచ్ లో ప్రతి శనివారం బీచ్ క్లినింగ్ కార్యక్రమాన్ని చేపట్టటం జరుగుచున్నదని అన్నారు. బీచ్ ఒడ్డున పడవేసిన ప్లాస్టిక్, క్యారీ బ్యాగులు వంటి వ్యర్థాలను ఎప్పటికప్పుడు సేకరించి వాటిని బయటకు పంపడం జరుగుతుందని అన్నారు. దీనివలన సముద్రపు జలాలు కలుషితం కాకుండా ఉంటాయని అన్నారు. నరసాపురం తీరప్రాంతంలోని బీచ్ లను సుందరీకరణ చేసి టూరిజన్ని అభివృద్ధి చేయటం వలన గ్రామాలు అభివృద్ధి చెంది, యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయని అన్నారు.అనంతరం శాసన సభ్యులు మరియు ప్రభత్వ విప్ బొమ్మిడి నాయకర్, జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, నర్సాపురం ఆర్డీవో దాసిరాజు, జిల్లా అటవీ శాఖ అధికారి డి.ఆశా కిరణ్ లు బీచ్ లో బైకులపై కొద్దిసేపు రైడ్ చేసి పర్యాటకులను ఆకర్షించి, ఆనందోత్సాహాలను నింపారు. ఈ కార్యక్రమంలో భీమవరం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ యం.కరుణాకర్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కె.రాంప్రసాద్, స్పెస్ ఎన్జీవో కోఆర్డినేషన్ జివిం కృష్ణారావు, టిడిపి ఇన్చార్జి నాయకులు రామరాజు, స్థానిక కూటమి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో నిర్లక్ష్యాన్ని సహించను

## - ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్



విజేత (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: ప్రభుత్వ అధికారులు ఉద్యోగులు తమ విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించబోమని శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ హెచ్చరించా రు. తాడేపల్లిగూడెం మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో ప్రభుత్వ ఉద్యోగుల పనితీరుపై శుక్రవారం సాయంత్రం సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి 15 రోజులకు ఉద్యోగుల పనితీరుపై సమావేశం నిర్వహిస్తున్నామని అన్నారు. గత సమావేశంలో చర్చించిన అంశాలపై ఈ 15 రోజుల్లో ఉద్యోగుల పనితీరు పై ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉద్యోగుల తీరు మారకపోతే కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు సంక్షేమం, అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తున్నార న్నారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమా ల ఫలితాలు ప్రజలకు సకాలంలో అందించవలసిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగం పై ఉందని చెప్పారు. వేసవిలో ఎండలు తీవ్రంగా ఉన్నాయని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు నిరంత రం పర్యవేక్షించాలని అన్నారు. గత సమావేశంలో చర్చించిన ప్రజాసమస్య ల పరిష్కారంలో ఎలాంటి ప్రగతి లేకుండా ఉద్యోగులు నిర్లిప్తంగా ఉండటం సరికాదన్నారు. తదుపరి సమీక్ష సమావేశానికి పూర్తిస్థాయిలో ఫలితాలు సాధించి రావాలని కోరారు. ఆయా గ్రామాల్లో మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులతో సమన్వయం చేసుకుని,ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. సమావేశంలో నియోజకవర్గ ప్రభుత్వ అధికారులు, ఎమ్మార్వో రాజరాజేశ్వరి, పెంటపాడు ఎమ్మార్వో సునీల్ కుమార్, జడ్పిటిసి ముత్యాల ఆంజనేయులు, పుల్ల బాబి, అడపా ప్రసాద్, ఎంపీపీ కట్టిపోయిన వెంకటలక్ష్మి , చాపల రమేష్, పసల కొండ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# కొత్తపాలెం లో మల్ల జన్మదిన వేడుకలు



విజేత, గోపాలపట్నం : పశ్చిమ నియోజకవర్గం కొత్త పాలెం లొ వైఎస్సార్ సీపీ నియోజకవర్గం ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే మల్ల విజయ్ ప్రసాద్ జన్మదిన వేడుకలను స్థానిక వైఎస్సార్ సిపి 89 వ వార్డు యూత్ ప్రెసిడెంట్ కాళ్లమురళి అలాగె వార్డు యూత్ చేతులు మీదుగా కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు,విజయ ప్రసాద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ వచ్చె కార్పోరేషన్ ఎన్నికల్లో వార్డు ను గలిపించి మల్లకు బహుమతి గా అందజేస్తామని అన్నారు, కార్యక్రమంలో కనపర్తి ప్రసాద్, అర్జున్,హేండ్ స్వామి,కోడా ధనరాజ్, సత్తిబాబు, గంగరాజు,సంతు, రాము, తరుణ్, అప్పలనాయుడు, రమణ,శివ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను అందజేసిన సర్పంచ్

## - ఎండ తీవ్రతలో కూలీలు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలి



విజేత, చిగురుమామిడి : ఎండ తీవ్రత నేపథ్యంలో ఉపాధి హామీ కూలీలకు చిగురు మామిడి మండలం లోని లంబాడిపల్లె గ్రామ సర్పంచ్ కాటం సంపత్ రెడ్డి తన సొంత ఖర్చులతో దాదాపు 100 మంది కూలీలకు మజ్జిగ,ఓఆర్ఎస్ ప్యాకెట్లను శనివారం అందజేశారు.మజ్జిగ ప్యాకెట్ల పంపిణీతోపాటు వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని,కూలీల ఆరోగ్యం కోసం తప్పకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సర్పంచ్ సంపత్ రెడ్డి పిలుపునిచ్చారు.ఉదయాన్నే 6గంటలకే పనులకు వెళ్లి,ఎండ తీవ్రత పెరిగే మధ్యాహ్నం 10లేదా 11గంటల లోపు పనులను ముగించుకోవాలని,పనిచేసే ప్రదేశాల్లో చల్లటి మంచినీరు, ఓఆర్ఎస్ ద్రావణం, మజ్జిగ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. త్రాగడం వల్ల శరీరంలో డీహైడ్రేషన్ నీటిశాతం తగ్గడాన్ని నివారిస్తాయన్నారు.పని ప్రదేశాల్లో చెట్ల కింద లేదా ప్రత్యేకంగా టెంట్లు వేసి విశ్రాంతి తీసుకునేందుకు నీడను ఏర్పాటు చేయాలని,మధ్యాహ్నం వేళల్లో ఎండ ఎక్కువగా ఉన్నప్పుడు బయటకు రాకుండా ఇంట్లోనే ఉండటం మంచిదని కూలీలకు వివరించారు.ఉపాధి కూలీలు ఎండ దెబ్బ బారిన పడకుండా ఈ ప్యాకెట్లు పంపిణీ చేసినట్లు సర్పంచ్ సంపత్ రెడ్డి వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నక్క ఓదెలు యాదవ్, గ్రామపంచాయతీ కార్యదర్శి పద్మావతి, వార్డు సభ్యులు మంద లక్ష్మణ్, రెడ్డి సంఘం నాయకులు పింగిలి సంపత్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ బండారిపల్లి రాజు గౌడ్, పాల్గొన్నారు.